# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 243 (కాంప్లిమెంటరీ కాపీ) 21-5 - 2024 పేజీలు : 14

Digital Edition




# ధాన్యం నగదు జమ

వార్త 5లో

## 3 రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి





- వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్
- యాసంగిలో 35 లక్షల టన్నుల ధాన్యం సేకరణ
- తడిసిన ధాన్యం కూడా మద్దతు ధరలకే సేకరణ
- స్కూళ్ల ఆధునీకరణకు 600 కోట్లు కేటాయింపు
- మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన కమిటీ ఏర్పాటు
- కాళేశ్వరంపై ఎన్‌డిఎస్ఎ ఆదేశాల మేరకు చర్యలు
- జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియాకు ఆహ్వానం
- కేబినేట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన మంత్రులు

రైతులకు వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. యాసంగిలో రైతుల పండించిన ధాన్యం సుమారు 36 లక్షల మెట్రిక్ టన్నులు పౌరసరఫరాల శాఖ సేకరించింది. ఈ సేకరించిన ధాన్యానికి 3 రోజులలోపే గతంలో రైతులకు ఎన్నడూ లేనట్లుగా బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ ఎప్పడూ ధాన్యాన్ని ఇలా సేకరించలేదు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ధాన్యం వేగంగా సేకరించడంతో పాటు 3 రోజుల్లోపే నగదు జమ చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మూడు గంటలకు పైగా కొనసాగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

## ఇరాన్ అధ్యక్షుడు రైసీ దుర్మరణం

- అధ్యక్షుడితో పాటు విదేశాంగమంత్రి కూడా మృతి
- హెలికాప్టర్ ప్రమాదంలో మరణించినట్లు ధృవీకరణ
- అజర్‌బైజాన్‌లో ప్రతికూల వాతావరణంతో కూలిన ఛాపర్
- ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి.. ఇరాన్ ప్రజలకు సానుభూతి



# అబద్ధాల ప్రచారంతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- బిఆర్ఎస్ పాలనలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం
- ప్రైవేట్ రంగంలో 24 లక్షల మందికి ఉపాధి కల్పించాం
- ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా మాపై విమర్శలు
- గ్రాడ్యుయేట్లు ఈ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కెటిఆర్ విమర్శలు

వార్త 2లో



## మార్పు దిశగా దేశం పయనం: రాహుల్ గాంధీ

ఢిల్లీ,

రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రజలు అండగా నిలిచారని, దేశం ప్రస్తుతం మార్పు దిశగా పయనిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'మొదటి నాలుగు దశల ఎన్నికల్లోనే బీజేపీని ప్రజలు ఓడించారు. దేశం ద్వేషపూరిత రాజకీయాలతో విసిగిపోయింది. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించుకునేందుకు ప్రజలు ఓటు వేస్తున్నారు' అని ఆయన వివరించారు. ఉద్యోగాల కోసం యువత, ఎంఎస్పీ, రుణ మాఫీ కోసం రైతులు, ఆర్థిక స్వాతంత్ర్యం, భద్రత కోసం మహిళలు, న్యాయమైన వేతనాల కోసం కార్మికులు ఎంతగానో ఎదురు చూస్తున్నారని తెలిపారు. దేశ ప్రజలందరూ ఇండియా కూటమికి మద్దతు తెలిపారని అన్నారు.

## బీజేపీ ఉన్నంత వరకూ రిజర్వేషన్లను ఎవరూ టచ్ చేయలేరు : అమిత్ షా

ఢిల్లీ,



లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి ప్రదాని నరేంద్ర మోదీ మరోసారి పాలనా పగ్గాలు చేపడితే రిజర్వేషన్లను తొలగిస్తా రని కాంగ్రెస్ అసత్యాలను ప్రచారం చేస్తోందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమ వారం హరియాణలోని ఝుజర్‌లో జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో బీజేపీ ఉన్నంతవరకూ రిజర్వేషన్లను ఏ ఒక్కరూ కదిలించలేరని అన్నారు. ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని ఎన్నికల అనంతరం బైనాక్యులర్స్‌తో వెతికినా కాంగ్రెస్ పార్టీ కనిపించదని అమిత్ షా ఎద్దేవా చేశారు. కాషాయ పార్టీ రాజ్యాంగాన్ని మార్చివేస్తుందని, రిజర్వేషన్లు రద్దు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం సాగిస్తోందని దుయ్యబట్టారు.

## అతికొద్ది కాలంలో ప్రజలతో ఛీ కొట్టించుకున్న కాంగ్రెస్ సర్కార్

ఖమ్మం,



ఈనెల 27న ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయని... బీజేపీ అభ్యర్థిగా 40 ఏళ్లుగా సిద్ధాంతాన్ని నమ్ముకుని ఎత్తిన జెండా దింపని గుజ్జుల ప్రేమెందర్ రెడ్డిని ఎమ్మెల్సీ బరిలో నిలిపామని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులను ఆనాడే ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించినా నేటికీ అమలు చేయకపోవడం పట్ల ఉద్యోగులు బాధతో ఉన్నారన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల వేతనాలు చెల్లింపు విధానంతో మళ్ళీ ఆర్టీసీని దివాలా తీసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

## ఉపాధ్యాయులపై లాఠీ చార్జి ఎప్పుడైనా చూశామా? దాడిని ఖండిస్తున్నాం



వార్త 2లో



## ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ రిమాండ్ పొడిగింపు

న్యూఢిల్లీ,

ఢిల్లీ మద్యం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ రిమాండ్ పొడిగించారు. సీబీఐ కేసులో జూన్ 3వ తేదీ వరకు కవిత రిమాండ్‌ను రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఈ మేరకు జడ్జి కావేరి బవేజా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసులో వ[illegible] 26 నుంచి కవిత జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న విషయం విదితమే.

## రాయ్‌బరేలిలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,

కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ (కేరళ), రాయ్‌బరేలి (యూపీ) నుంచి పోటీ చేస్తున్న రాహుల్ గాంధీ సోమవారం రాయ్‌బరేలిలో పర్యటించారు. రాయ్‌బరేలిలోని ఓ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. రాహుల్ రాకతో పోలింగ్ కేంద్రం వద్ద కోలాహలం నెలకొంది. ప్రజలు పెద్దసంఖ్యలో గుమికూడి రాహుల్‌తో సెల్ఫీలు తీసుకునేందుకు ప్రయత్నించారు. కాంగ్రెస్ కంచుకోటగా పేరొందిన రాయ్‌బరేలిలో రాహుల్ గాంధీ విజయం కోసం ఆ పార్టీ శ్రేణులు చెమటోడ్చారు.



## దేశవ్యాప్తంగా ఐదో దశ పోలింగ్

- పలు ప్రాంతాల్లో ఓటేసిన ప్రముఖులు
- అమేథీలో స్మృతి, లక్నోలో రాజ్‌నాథ్, మాయావతిలో ఓటు
- ముంబైలో ఓటేసిన అక్షయ్ కుమార్, జాన్వీ

వార్త 2లో



దేశ వ్యాప్తంగా 5వ దశ లోక్ సభ ఎన్నికలకు పోలింగ్ సోమవారం ఉదయం ప్రారంభమయ్యింది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 49 నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలువురు సినీ రాజకీయ ప్రముఖులు తమ నియోజకవర్గాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఉపాధ్యాయులపై లాఠీ చార్జి ఎప్పుడైనా చూశామా? దాడిని ఖండిస్తున్నాం

నల్గొండ,

రేవంత్ రెడ్డి పాలన లాఠీ చార్జీలు, బడుగు జీవులకు జూటా మాటలులా ఉందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. దేవరకొండలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ను ఆయన పరామర్శించారు. రవీంద్ర కుమార్ తండ్రి కనిలాల్ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలోనే రవీంద్రను పరామర్శించిన అనంతరం మీడియాతో హరీష్ రావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులపై లాఠీ చార్జి ఎప్పుడైనా చూశామా? అని ప్రశ్నించారు. దాడిని బీఆర్ఎస్ ఖండిస్తోందన్నారు. 100 రోజుల్లో అమలు చేస్తామన్న హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేమంటూ ఉప ముఖ్యమంత్రి భట్టి చేతులెత్తేశారని హరీశ్ రావు తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పట్ట భద్రులు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు తెలిపారు. తూకంలో కోతలు, ధాన్యం తడిసి ఇబ్బందులు పడుతున్నారన్నారు. సన్నాళ్లకే బోనస్ ఇస్తామన్నారని.. రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఈ మాట అంటే పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిందన్నారు. ఈ పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. మీడియా సమావేశం ఏర్పాటు చేయగానే కరెంట్ పోయిందని.. కరెంట్ తాను తెప్పించినాని రేవంత్ అంటాడని.. అసలు కేసీఆర్ ఉన్నప్పుడు ఎప్పుడైనా కరెంట్ పోయిందా? అని హరీశ్ రావు ప్రశ్నించారు.

# దేశవ్యాప్తంగా ఐదో దశ పోలింగ్

### పలు ప్రాంతాల్లో ఓటేసిన ప్రముఖులు

### అమేథీలో స్మృతి, లక్నోలో రాజ్‌నాథ్, మాయావతిలో ఓటు

### ముంబైలో ఓటేసిన అక్షయ్ కుమార్, జాన్వీ




న్యూఢిల్లీ,

దేశ వ్యాప్తంగా 5వ దశ లోక్ సభ ఎన్నికలకు పోలింగ్ సోమవారం ఉదయం ప్రారంభమయ్యింది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 49 నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలువురు సినీ రాజకీయ ప్రముఖులు తమ నియోజకవర్గాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుత బీజేపీ సిట్టింగ్ ఎంపీ స్మృతి ఇరానీ అమేథీ లోక్‌సభ స్థానం నుంచి మరోసారి లోక్ సభ స్థానానికి పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె అమేథీలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఓటు వేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'ఈరోజు తన గ్రామం గౌరీగంజ్‌లో వికసిత్ భారత్ సంకల్పంతో తన ఓటు వేయడం జరిగిందన్నారు. ఇది తన అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి.. దేశ భవిష్యత్తుకు బాధ్యతగా ఓటు వేయమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఉత్తరప్రదేశ్ లో కూడా పలు



స్థానాలకు పోలింగ్ పక్రియ ప్రారంభమైంది. మాజీ సిఎం, బిఎస్పి అధినేత్రి మాయావతి లక్నోలోని పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేశారు. అనంతరం సిరా వేలును చూపి అందరినీ ఓటు వేయమని సందేశం ఇచ్చారు. ముంబై నార్త్ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పీయూష్ గోయల్ బరిలో నిలిచారు. ఈ సందర్భంగా ఆయన తన ఓటు హక్కును వినియోగించుకుని ముంబై ప్రజలు దేశానికి మంచి భవిష్యత్తు కోసం ఓటు వేస్తున్నారని తెలిపారు. కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ కుటుంబ సమేతంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు. ఓటు వేసిన తర్వాత సిరా వేసిన వేలిని కూడా చూపించారు. ఉత్తరప్రదేశ్లో కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కూడా పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో నిలబడి ఓటు వేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఐదవ దశ పోలింగ్ సందర్భంగా నటి సన్యా మల్హోత్రా ముంబైలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈమెతో పాటు పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ కూడా ముంబైలో ఓటు వేశారు. అలాగే బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ కూడా తన ఓటు హక్కును ముంబై నగరంలో వినియోగించు కున్నారు. పౌరసత్వం వచ్చిన తరువాత తాను వేసిన తొలిఓటుగా పేర్కొన్నారు. నటి జాన్వీ తదితరులు కూడా ఓటేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత్ దాస్ కూడా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.




# ఇరాన్ అధ్యక్షుడు రైసీ దుర్మరణం

### అధ్యక్షుడితో పాటు విదేశాంగమంత్రి కూడా మృతి

### హెలికాప్టర్ ప్రమాదంలో మరణించినట్లు ధృవీకరణ

### అజర్‌బైజాన్ లో ప్రతికూల వాతావారణంతో కూలిన ఛాపర్

### ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..ఇరాన్ ప్రజలకు సానుభూతి

టెహ్రాన్,

:హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం చెందారు. ఈ విషయాన్ని స్థానిక మీడియా ధృవీకరించింది. అధ్యక్షుడితో పాటు ఆ దేశ విదేశాంగ మంత్రి కూడా ఈ ఘటనలో చనిపోయారు. ఓ ఆనకట్ట ప్రారంభానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో.. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ అదుపు తప్పి, తూర్పు అజర్‌బైజాన్ సరిహద్దుల్లోని జోల్ఫా ప్రాంతంలో కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో హెలికాప్టర్ మొత్తం కాలిపోవడంతో.. అందులో ఉన్న వ్యక్తులందరూ ప్రాణాలు విడిచారు. ప్రస్తుతం అక్కడ ఇతర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఉదయం అజర్‌బైజాన్ సమీపంలో ఇరుదేశాలు సంయుక్తంగా నిర్మించిన ఓ ఆనకట్ట ప్రారంభోత్సవానికి ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ వెళ్లారు. ఆ కార్యక్రమం ముగించుకొని అధ్యక్షుడు హెలికాప్టర్‌లో తబ్రిజ్ నగరానికి తిరుగు పయనమయ్యారు. అయితే.. భారీ పొగమంచు మధ్య పర్వతప్రాంతాలను దాటుతున్న సమయంలో హెలికాప్టర్ అదుపు తప్పి, జోల్ఫా ప్రాంతంలో నేలను బలంగా తాకింది. దీంతో.. హెలికాప్టర్‌లో మంటలు చెలరేగి, పూర్తిగా దగ్ధమైంది. హెలికాప్టర్ గల్లంతైన విషయం తెలియగానే.. అధికారులు అప్రమత్తమై దాని ఆచూకీ కోసం సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ప్రతికూల వాతావరణ నేపథ్యంలో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. మానవరహిత విమానాల ద్వారా ప్రమాద స్థలాన్ని గుర్తించి.. సోమవారం ఉదయం రెస్క్యూ బందాలు అక్కడికి చేరుకున్నాయి. ఇబ్రహీం రైసీ మృతితో ఇరాన్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఇరాన్ సుప్రీం అయతుల్లా ఖమేనీకి ఇబ్రహీం రైసీ అత్యంత సన్నిహితుడు. 2021 అధ్యక్ష ఎన్నికల్లో ఆయన గెలుపొందారు. అయితే.. తన ప్రత్యర్థుల్ని పక్కకు తప్పించి, ఆయన తక్కువ ఓటింగ్‌తో ఈ ఎన్నికల్లో గెలుపొందడం.. అప్పట్లో తీవ్ర వివాదాస్పదమైంది. ఖమేనీకి వారసుడిగా గుర్తింపు పొందిన ఇబ్రహీం.. 1988లో ఖైదీలను సామూహికంగా ఉరితీసినందుకు ఆంక్షల్ని ఎదుర్కొంటున్నారు. తాను అధ్యక్షుడిగా అధికారం చేపట్టినప్పటి నుంచి ఇరాన్‌లో ఇస్లామిక్ చట్టాలను కఠినతరం చేయాలని ఆదేశించారు. తన హయాంలో ప్రభుత్వ వ్యతిరేక నిరసనల్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా మారుస్తానని పదేపదే చెప్పేవారు. హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మృతిపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'ఇబ్రహీం రైసీ మృతి విచారకరం. రైసీ మరణ వార్త తనను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. ఇరాన్-భారతదేశం మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం రైసీ చేసిన కృషిని మరవలేం. రైసీ కుటుంబ సభ్యులు, ఇరాన్ ప్రజలకు సంతాపం తెలియజేస్తున్నా. ఈ కష్ట సమయంలో ఇరాన్‌కు భారతదేశం అండగా నిలుస్తోంది అని' ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'ఇబ్రహీం రైసీ, విదేశాంగ మంత్రి హెచ్ అమీర్ మృతి తనను తీవ్రంగా కలచి వేసింది. ఆ ఇద్దరు నేతలతో పలు సమావేశాల్లో పాల్గొన్నా. ఈ జనవరిలో ఓ సమావేశంలో కలిశాం. ఇద్దరు నేతల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం. ఈ కఠిన సమయంలో ఇరాన్ ప్రజలకు అండగా నిలబడతాం అని' విదేశాంగ మంత్రి జై శంకర్ ట్వీట్ చేశారు.

# అబద్ధాల ప్రచారంతో గద్దెనెక్కిన కాంగ్రెస్

### బీఆర్ఎస్ పాలనలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం

### ప్రైవేట్ రంగంలో 24 లక్షల మందికి ఉపాధి కల్పించాం

### ఒక్క హామిని కూడా నెరవేర్చకుండా మాపై విమర్శలు

### గ్రాడ్యుయేట్లు ఈ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టాలి

### ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కెటిఆర్ విమర్శలు

భద్రాద్రి కొత్తగూడెం,

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ రంగంలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం.. ప్రయివేటు రంగంలో 24 లక్షల మందికి ఉపాధి కల్పించాం. అయినప్పటికీ నిరుద్యోగులకు, యువతకు దూరం అయ్యామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తాము ఇచ్చిన ఉద్యోగాల విషయంలో సరిగా ప్రచారం చేసుకోలేక పోయామని అన్నారు. అలాగే అబద్ధాలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని అక్కసు వెళ్లగక్కారు. పట్టభ్రద ఎమ్మెల్సే ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కెటిఆర్ ప్రచారం చేశారు. ఇత్తందు, భద్రాచలం తదితర ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ఐదారు నెలల కిందట కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలని ఊదరగొట్టి, మొత్తానికి అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చింది. అధికారం కోల్పోయి నందుకు బాధలేదు. అధికారం శాశ్వతం కాదు. మార్పు అని ఓటేసిన పాపానికి.. గత ప్రభుత్వంలో ఏం జరిగింది..? ఈ ప్రభుత్వంలో ఏం జరుగుతు ంది..? అనేది తెలంగాణ ప్రజలకు అర్థమవుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. నిరుద్యోగులు, యువతకు మేం దూరమయ్యాం. గత పదేండ్లలో దేశంలో ఎక్కడా చేయని విధంగా ఉపాధి కల్పన కల్పించాం. 2014 నుంచి 2024 వరకు కేసీఆర్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చింది. ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని ఉద్యోగ నియమాకాలు జరిగాయో లెక్కలతో సహా మీ ముందు పెడుతాం. ఈ దేశంలో ఇంతకంటే గొప్పగా ఉపాధి కల్పన



జరగలేదు. మీరేన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చెప్పండి అని అడిగితే కాంగ్రెస్, బీజేపీ నాయకుల వద్ద సమాధానం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేసినప్పటికీ ఈ ప్రభుత్వం పని చయలేదని సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరిగింది. చదువుకున్న యువత ఈ వాదనకు ఆకర్షితులై మాకు దూరమయ్యారు. దయచేసి వాస్తవాలను తెలుసుకోవాలని మనవి. మేం ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని మేం ప్రచారం చేసుకోలేదు. అది మా తప్పు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఉద్యోగం రాదు కాబట్టి ప్రయివేటు రంగంలో ఉద్యోగాలు కల్పించాం. ప్రయివేటు రంగంలో పెట్టుబడులు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించాం. దాదాపు 24 లక్షల మందికి ఉపాధి అవకాశాలు సృష్టించాం. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో ఉపాధి కల్పనకు ప్రయత్నం చేశామని కేటీఆర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాను చేయడమే కాకుండా మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేశాం. వైద్య విద్య చదవే అవకాశం దొరికింది. కొత్తగూడెంలో కూడా మెడికల్, నర్సింగ్ కాలేజీ, ఖమ్మంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దే. 65 ఏండ్లలో తెలంగాణలో ఏర్పాటైంది 3 మెడికల్ కాలేజీలు మాత్రమే. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో 33 మెడికల్, నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేశాం. విద్యావ్యాప్తి, ఉపాధి కల్పనకు, ప్రయివేటు రంగంలో పెట్టబడులకు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కృషి చేశామని కేటీఆర్ తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఓ విద్యావంతుడు పోటీ చేస్తున్నాడు.. కాంగ్రెస్ తరపున ఓ బ్లాక్ మెయిలర్ పోటీ చేస్తున్నాడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు.ప్రజా జీవితంలోకి వచ్చిన విద్యావంతుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి. కాబట్టి ఓటేసే ముందు అభ్యర్థుల గుణగణాలను పరిశీలించి ఓటేయాలని కోరుతున్నాను అని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు మనకు కావాల్సింది ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులు.. ప్రభుత్వాన్ని ప్రశంసించే గొంతులు కాదు. మనకు కావాల్సింది ధిక్కారు స్వరాలు.. అధికార స్వరాలు కాదు. ఇవాళ శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి మందబలం ఉంది. మాట తప్పినా మమ్మల్ని అడిగేవారు ఎవరూ లేరనే ధీమా ఉంటది. అదే మండలిలో మన నాయకులు ఉంటే ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీసే అవకాశం ఉంటుంది. పచ్చి అబద్దాలు చెప్పి రేవంత్ ప్రజలను మోసం చేస్తున్నాడు . ఆరు గ్యారెంటీలకు ఐదు గ్యారెంటీలు అమలు చేశానని రేవంత్ నిస్సిగ్గుగా చెబుతున్నాడు. ఒక్క ఫ్రీ బస్సు మాత్రమే అమలైంది. ఫ్రీ బస్సుపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాట్లప్పుడు కేసీఆర్ రైతుబంధు వేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓట్లప్పుడు రేవంత్ రెడ్డి రైతుబంధు వేశారని టీఆర్ పేర్కొన్నారు. నాట్లప్పుడు రైతుబంధు వేస్తే లాభం.. కోతలప్పుడు వేస్తే ఏం లాభం అని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం బాగైంది. 2014లో వ్యవసాయ ఉత్పత్తుల్లో తెలంగాణ 14వ స్థానంలో ఉండే. 2023 నాటికి వ్యవసాయ ఉత్పత్తుల్లో ముఖ్యంగా వరి ధాన్యంలో హర్యానా, పంజాబ్‌ను తలదన్ని అగ్రస్థానానికి ఎగబాకింది. రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చే విధంగా కేసీఆర్ రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టిండు. నాకు ఒక్క అవకాశం ఇస్తే డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తానని రేవంత్ అన్నాడు. జూన్ 9 వస్తుంది.. ఆరు నెలలు గడిచిపోయింది. కానీ రుణమాఫీ కాలేదు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కడిగి పారేయాలంటే.. దమ్మున్న ఏనుగుల రాకేశ్ రెడ్డిని గెలిపించాలన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చానని రేవంత్ అబద్ధపు ప్రచారం చేసుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. పచ్చి అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యావంతులు కర్రుకాల్చి వాత పెట్టాలి. మీరు ఉదాసీనంగా ఉంటే మరిన్ని అబద్దాలాడుతూ, అసలు హామీలే ఇవ్వలేదని అంటారు. మొదటి ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని రేవంత్ హామీ ఇచ్చిండు. ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా కొత్తగా ఇవ్వలేదు. కానీ 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని బుకాయిస్తున్నాడు దబాయిస్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజుల్లేకుండా ప్రభుత్వ ఉద్యోగాల దరఖాస్తులను స్వీకరిస్తామని చెప్పారు. కేసీఆర్ హయాంలో టెట్‌కు దరఖాస్తు ఫీజు రూ. 400 పెడితే.. ఇదే రేవంత్ నానా యాగీ చేసిండు. ఇవాళ టెట్ పరీక్షకు వెయ్యి పెట్టిండు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి. మొదటి కేబినెట్ సమావేశంలో మెగా డీఎస్సీ వేస్తామన్నారు. ఆ హామీ కూడా నెరవేరలేదు. సింగరేణిలో 24 వేల వారసత్వ ఉద్యోగాలు ఇచ్చాం. సింగరేణిని అదానీకి అమ్మేందుకు రేవంత్ సిద్ధంగా ఉన్నాడు. ఇదే విషయంపై మోదీతో రేవంత్ కూడబలుక్కున్నాడు. చివరకు సింగరేణిని కూడా ప్రయివేటుపరం చేస్తారు అని కేటీఆర్ పేర్కొన్నారు.

# లోయలో పడ్డ వ్యాన్

### 18మంది కూలీల దుర్మరణం

రాయపూర్,

ఛత్తీస్‌గఢ్ లోని కవార్ధా జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న పికప్ వాహనం బోల్తాపడి 18 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 10 మంది గాయపడ్డారు. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. అతివేగం కారణంగా వాహనం అదుపు తల్లి బోల్తాపడినట్లు ప్రాథమిక విచారణలో తెలిసింది. స్థానిక అధికారులు ఘటనా స్థలానికి తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించారు. పికప్ వాహనం బోల్తాపడి భారీ దుర్ఘటన చేటుచేసుకోవడంపై రాష్ట్ర ప్రభుత్వం దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేసింది. బాధితులకు తక్షణ సాయం అందిస్తామని ప్రకటించింది. వారి కుటుంబ సభ్యులకు ఉపముఖ్యమంత్రి అరుణ్ సావో ఒక ట్వీట్‌లో సంతాపం తెలిపారు. అడువుల్లో తేయాకు సేకరించి ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలిసిందని చెప్పారు. ఈ ప్రమాదంలో 15 మంది మరణించగా, 10 మంది గాయపడినట్టు కబీర్‌థామ్ పోలీస్ సూపరిటెండెంట్ డాక్టర్ అభిషేక్ పల్లవ్ ధ్రువీకరించారు.

# అధిక వడ్డీ ఆశతో శ్రీ ప్రియాంక దోపిడి

### 200 కోట్లు వసూసి ఉడాయించిన సంస్థ

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

హైదరాబాద్,

అధిక వడ్డీ ఆశ చూపి రూ.200 కోట్లతో ఉడాయించిన ఘటన హైదరాబాద్ లోని అబిడ్స్‌లో జరిగింది. అబిడ్స్ లోని శ్రీ ప్రియాంక ఎంటర్ ప్రైజెస్ డిపాజిట్ ల రూపంలో డబ్బులు తీసుకొని అధిక వడ్డీలు ఇస్తామని నమ్మబలికి 517 మంది దగ్గరి నుంచి దాదాపు రూ.200 కోట్లు వసూలు చేసి జెండా ఎత్తేసింది. దీంతో బాధితులు బషీర్ బాగ్ లోని హైదరాబాద్ సీసీఎస్ పోలీసు స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అబిడ్స్ లోని తెలంగాణ స్టేట్ కోఆపారేటివ్ బ్యాంక్ లో జనరల్ మేనేజర్ గా పనిచేస్తున్న నిమ్మగడ్డ వాని బాల,తన భర్త మేక నేతాజీ, కొడుకు మేక శ్రీహర్షలు తమని మోసం చేసారని ఫిర్యాదులో తెలిపారు. బ్యాంక్ లో డిపాజిట్ చేయడానికి వచ్చే వినియోగదారులను ఆకర్షించి వారికి అధిక వడ్డీ ఆశచూపి అదే బ్యాంక్ సమీపంలోని తన భర్త ఆఫీస్ ప్రియాంక ఎంటర్ ప్రైజెస్ లో నిమ్మగడ్డ వానిబాల డిపాజిట్ చేయించుకున్నట్లు ఆరోపించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నాణ్యమైన మరియు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగింపు కొరకు...

విద్యుతుసరఫరాలో అంతరాయం...

విద్యుత్ శాఖ ఏ డి ఈ సయ్యద్ చిన్న మక్బుల్ భాష.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.



అలంపూర్ సబ్ డివిజన్ విద్యుత్,శాఖవారిపరిధిలోనిమే21. 2024మంగళవారం న ఉదయం 07:00 గంటల నుంచి 10:00 గంటల వరకు 33 కె.వి శాంతినగర్–2 ఫీడరు పరిధిలో ప్రతి వర్షాకాలపుబుతుపవనాలకు ముందస్తుగా చేపట్టేమరమ్మత్తుపనుల్లో భాగంగా ఒరిగిన విద్యుత్ స్థంబాలను సరిచేయు పనులు మరియు మిడిల్ పోల్స్ ఎత్తే పనులు అలాగే లైన్లనుతాకేచెట్లకొమ్మలను తొలగించే పనులు చేయటం జరుగుతుంద అన్ని విద్యుత్ శాఖ ఏడిఈ సయ్యద్ చిన్న మక్బుల్ భాష పత్రిక ప్రకటనలోతెలియజేశారు.

అలాగే అదేసమయంలో ట్రాన్సుకోవారుమానవపాడ్ రైల్వే సబ్–స్టేషన్ కు కొత్త లైన్ల ఏర్పాటు పనులు11 కె.విబొంకూర్ ఫీడరు పరిధిలోఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం02:00గంటలవరకుచేయటంజరుగుతుందనీ.ఏడీఈతెలిపారు.

కావున పైన తెల్పిన సమయానుగుణంగా 33/11 కెవిమానవపాడ్, శ్రీనగర్,సబ్–స్టేషన్లపరిధిలోని ఆయా గ్రామాలకు ఉదయం 07:00 నుంచి 10:00 గంటల వరకు మరియుబొంకూర్,గ్రామానికి ఉదయం 11:00 నుంచి మధ్యాహ్నం 02:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయంఉంటుందని ఏడిఈ మక్బూల్ భాష తెలియజేశారు. కావునవిద్యుత్,వినియోగదారులు అందరూ విద్యుత్ అధికారులకు సహకరించగలర నీ ఆయన తెలియజేశారు.

## డాక్టరేట్ పొందిన ఆదివాసీ మహిళ కుంజా బేబి




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం డీఈడీ కళాశాల లో లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో ఆమె డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆదివాసీ మహిళ కుంజా బేబి కి శాలువాతో సత్కరించిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు.ఈ కార్యక్రమంలో రత్నం రమాకాంత్,చింతాడి రామకృష్ణ, జాస్తి గంగాభారతీ, పిట్టల లక్ష్మి కాంతం,కేతినేని లలిత మాజీ ఎంపీటీసీ మానే కమల,మాజీ ఎంపీటీసీ కోర్స జ్యోతి,ఒగ్గే అనురాధ,సీతా,రసూల్ బి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన చిన్ననాటి స్నేహితుని 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం



ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో సోమవారం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కలవేని సంపత్ కుటుంబానికి సరస్వతి శిశు మందిర్ పాఠశాల లో 1997 లో 10వ తరగతి క్లాస్ మెంట్ స్ చిన్ననాటి మిత్రుడు కరీ%శీ%నగర్ లో అనారోగ్యంతో చికిత్స కోసం ఒక ప్రవేటు ఆసుపత్రిలో చేరగా పెద్ద పేగు ముడి పడగా ఆపరేషన్ చేయగ కడుపులో ఇన్ఫెక్షన్ వచ్చి యూరిన్ ప్లాట్ అవ్వగా మృతి చెందినాడు విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి మిత్రులు అందరూ కలిసి ఆ కుటుంబానికి ఎంతో కొంత ఆర్థికంగా అండగా ఉండాలని ఆలోచించి మిత్రులందరు కలసి

తోటి మిత్రుని ఫోటోకి నివాలు అర్పించి అతని ఆత్మ శాంతి చేకూరాలని స్మరిస్తూ వారి కుటుంబానికి 30000/– వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. భవిష్యత్తులో కూడా పిల్లల చదువు కోసం మిత్ర బృందం అండగా ఉంటుందని వారి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు. స్నేహితుల పాల్గొన్నారు.

## బెల్ట్ షాపు తొలగించాలని ఫిర్యాదు చేస్తే బెదిరించారని ఎస్పీకి ఫిర్యాదు.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-

ఇళ్ళ మధ్యలో బెల్ట్ షాపులను నెలకొల్పి తమ కాలనీవాసులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు చేసిన బాధితులపైనే మళ్లీ బెదిరింపులకు దిగారని ఆరోపిస్తూ సోమవారం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ కు బాధితులు ఫిర్యాదు చేశారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రం నల్లవెల్లి రోడ్డులోని ఐఎంబి పాటశాల, చర్చి ప్రాంతంలో నివాసముంటున్న కొందరు కాలనీవాసులు తమ ఇళ్ళ ముందు కాఫీ షాప్ పేరుతో బెల్టు షాపులను నిర్వహిస్తూ తరచూ గొడవలకు దిగి ఆ ప్రాంతంలో ఆకతాయిలు హంగామా చేస్తున్నారని గత కొద్దిరోజుల క్రితం స్థానిక పోలీసులకు డయల్ 100 ద్వారా ఫిర్యాదు చేశారు. దీంతో స్థానిక పోలీసులు కంటి తుడుపుచర్యగా వారిని హెచ్చరిస్తూ వదిలేస్తారు. దీంతో కోపంతో ఊగిపోతూ జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి తమకు ఫోన్ చేసి బెదిరించాడని ఆరోపిస్తూ సోమవారం జిల్లా ఎస్పీకి మరోసారి ఫిర్యాదు చేశారు.

# దోపిడీ ప్రభుత్వాలను ఓడించడానికి కార్మిక వర్గ నాయకత్వంలో అశేష ప్రజానీకం పోరాడాలి

– ఎం కృష్ణారెడ్డిపిలుపు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు




సామ్రాజ్యవాదం, బడా బుర్జువా వర్గం దోపిడీని కార్మిక వర్గ నాయకత్వంలో కూ ల ద్రోసి రైతాంగం భాగస్వామ్యంతో భారతదేశంలో విప్లవాన్ని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం వైరాలో మిట్టపల్లి ఫంక్షన్ హాల్ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులలో “భారతదేశ చరిత్రను” ఆయన బోధించారు.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ,ప్రపంచంలో భారతదేశం మూడు లక్షల ట్రిలియన్స్ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా ఉన్నప్పటికీ, ప్రపంచ సంపదలో ఐదో స్థానంలో ఉన్నదని, సంవత్సరానికి ప్రతి కుటుంబ సభ్యుడికి సంవత్సరానికి నాలుగు లక్షల రూపాయలను సంపదలో వాటాగా ఇవ్వవచ్చు అని, కానీ,ప్రతి వ్యక్తికి నెలకు 25 వేల రూపాయలు వేతనం డిమాండ్ చేస్తున్న, నెలకు ఎనిమిది వేల రూపాయల కూడా సగ టున ప్రభుత్వాలు ఇవ్వలేకపోవటం దౌర్భాగ్యకర పరిస్థితి నరేంద్ర మోడీ మతతత్వ పాలనలో పరిస్థితి నెలకొని ఉన్నదనిఆయన విమర్శించారు. 56 ఇంచుల ఛాతిగలిగిన, ద్వారా దృష్టి పరిపాల దక్షుడిగా ప్రచారం చేసుకుంటున్న మోడీ, రోజుకు1600 కోట్లు ఆదాయం వస్తున్న బడా కార్పొరేటు పెట్టుబడి దారి వర్గాలు ఉన్నారని, బిజెపి ఆర్ఎస్ఎస్ ఏలుబడిలో వీరు రోజురోజుకు కోటీ శ్వరులు అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ 10 ఏళ్ల పరిపాలనలో ఒక్క ప్రభుత్వ పరిశ్రమను కూడా ఏర్పాటు చేయలేదని,నరేంద్ర మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాదం, బడా బూర్జువ వర్గంతో చట్టా పట్టాలు వేసుకొని తిరుగుతూ అనేక రాయితీలు కల్పించి, వారిని బాగు చేయడమే తప్ప ప్రజల గురించి ఆలోచించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మేకిన్ ఇండియా అందమైన నినాదం ఇవ్వటమే తప్ప స్వదేశీ వస్తువులు ఇండియాలో తయారు కావటం లేదని అన్ని ఇతర సామ్రాజ్యవాద దేశాలలో తయారుచేసి వస్తువులను మన దేశంలో దిగుమతి చేసుకోవడం ఘోరమని ఆయన అన్నారు . స్టార్ట్ అప్ ఇండియా, అచ్చేదిన్, స్వదేశీ , షైనింగ్ ఇండియా, భారత్ వెలిగిపోతుంది, స్వచ్ఛభారత్, అమృత భారత్,బేటి పడావో, బేటి బచావో నినాదాలు గుటకమైనవనీ తేలిపోయిందని ఆయన విమర్శించారు. భారతదేశంలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేటు కరుణ కార్పొరేట్కరణ కాషాయీకరణ చేస్తూ బడా పెట్టుబడిదారీబహుళ జాతి కంపెనీలకు మేలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ 40 లక్షల కోట్లు ఉన్నదని, మొత్తం బడ్జెట్ అప్పుల కింద జమ చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉన్నదని ఆయన విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని ది వాళ తీయించి కార్పొరేట్ వర్గాలకు అప్పజెప్పటానికి, అదా నీ, అంబానీ, టాటా, బిర్లా లకు నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులను బలీ పశువులను చేశారని, రైతుల ఆదాయాన్ని పెంచుతామని చెప్పటం బూటకమైనదని ఆయన విమర్శించారు. 800 మంది రైతులు రెండు సంవత్సరాలు ఢిల్లీ నడిబొడ్డులో మిలి టెన్సీ పోరాటం నిర్వహించి భారతదేశానికే ఆదర్శంగా నిలిచారని ఆయన కొనియాడారు. నరేంద్ర మోడీ పాలనలో కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దుచేసి స్వయం ప్రతిపత్తికి ద్రోహం చేశారని, ముస్లిం మైనార్టీలను దేశం నుండి వెళ్లగొట్టుటకు పౌరసత్వ చట్టాలు తీసుకొచ్చి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్యలో రామాలయ నిర్మాణం, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఓట్లు రాల్చుకోవటం కోసం పన్నిన కుట్రలో భాగమేనని,అయినా ఫలితం సంతృప్తికరంగా లేదని మోడీ దక్షిణ భారతదేశంలో నాతో మంటలు రాజేయ టానికి ఇండియా కూటమి మావోయిస్టుల భాష మాట్లాడుతుందని,హిందువుల మంగళ సూత్రాలు తీసుకుంటారని, హిందువులను అవమాన పరుస్తారని మాట్లాడటం నీచమైనదని ఆయన విమర్శించారు. భారతదేశంలో 40 కోట్ల మంది కార్మికులు, 80 కోట్ల మంది రైతాంగం బూర్జువ వర్గానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని, దోపిడీ వర్గాన్ని ఓడించి,కార్ల్ మార్క్స్,ఎంగేల్స్,లెనిన్, స్టాలిన్,మావో సిద్ధాంత వెలుగులోసోషలిస్టు సమాజాన్ని స్థాపించుకోవడం కోసం త్యాగపూరితమైన యువతరం, ప్రజలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సీవై పుల్లయ్య క్లాస్ కు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. అలాగే, “విప్లవకమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కార్యకర్తలు ఎలా ఉండాలి” అనే అంశం పైన పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ప్రసంగించారు. క్లాస్ కు పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ అధ్యక్షత వహించారు. ఈ క్లాసులలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు, గుర్రం అచ్చయ్య,ఆర్ శివలింగం, జి రామయ్య,ఆవుల అశోక్, కే అర్జున్ రావు, బందెల వెంకయ్య కమ్మ కోమటినాగేశ్వరరావు, మలీదు నాగేశ్వరరావు, గంటా శ్రీనివాసరావు, బి లాజర్, సిహెచ్ శిరోమణి, గోకినే పల్లి లలిత,కే శ్రీనివాస్, పార్టీ వైరా మండల కార్యదర్శి ఎలదండి బాబు, కొనిజర్ల మండల కార్యదర్శి తడకమల్ల సీతారాములు,పాశం అప్పారావు, బండారు భద్రయ్య, కుదురుపాక దర్గయ్య,మోదుగు లాలమ్మ, మోదుగు మరియమ్మతదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎవరు అధైర్య పడొద్దు

ఆగస్టు 15 కల్లా ప్రభుత్వం రుణమాఫీ చేస్తుంది

మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్

మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఆగస్టు 15 కల్లా ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని రైతులు ఎవరు అధైర్య పడొద్దని అన్నారు.ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వం పైన బురదజల్లే ప్రయత్నం చేస్తుంది. ఎవరు వారి మాటలను పట్టించుకోవద్దు.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ కావాలని రైతులను రెచ్చగొట్టి రైతులకు కల్లిబొల్లి మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని బదులాము చేసే ప్రయత్నాలు చేస్తున్నారని హెద్దెవా చేశారు.తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ఆగస్టు 15 లోపల రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుంది.కాబట్టి రైతులకు అండగా పరిగి నియోజకవర్గానికి స్థానిక శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి రైతుల పట్ల ఎల్లప్పుడూ సీఎం రేవంత్ రెడ్డితో చర్చలో ఉన్నారు. అదేవిధంగా వడ్లు కొనుగోలు చేసిన రెండు మూడు రోజులకే రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయబడుతున్నాయని తెలిపారు. ప్రజల పక్షాన ఎల్లప్పుడూ అలోచించె ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు.

## తెలంగాణ సాధకులు ఉద్యమకారుల చరిత్ర ప్రారంభం




తెలంగాణ అంటేనే. చరిత్ర త్యాగాలు

భువనగిరి మే 20 ప్రజా గొంతుక ప్రతినిధి.

తెలంగాణ అంటేనే త్యాగాలు అదొక చరిత్ర త్యాగాలు లేనిదే తెలంగాణ రాలేదనేది. సత్యం. అలాంటి త్యాగాల చరిత్ర గల తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అనేకమంది బలిదానాలతోటి జైలు జీవితాలతోటి రాష్ట్రాన్ని సాధిస్తే అలాంటి ఉద్యమకారుల చరిత్రనే లేకుండా చేయాలని గత ప్రభుత్వం ఉద్యమకారులను పూసే లేకుండా చేయాలనుకోవడం దుర్మార్గం అలాంటి ఉద్యమకారుల చరిత్రను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉద్యమకారుల చరిత్రను. తెలంగాణ రాష్ట్ర సాధకులు ప్రొఫెసర్ కోదండరాం ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఉద్యమకారులు త్యాగాలు చేసిన వారు మీ.మీ చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియజెప్పడానికి. మీ దగ్గర కి. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అందుబాటులోకి ఉంటుంది మీ చరిత్రను రికార్డు చేసుకోండి. మళ్లీ దశ తెలంగాణ ఉద్యమకారుడు సంఘీశెట్టి క్రిస్టఫర్.

# తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి

–అద్దంకి రవికుమార్..

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు యూత్ నాయకులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ ఈ నెల 27 తేదీ జరగనున్న వరంగల్%–%–ఖమ్మం–%–%నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిపిఎం, సిపిఐ పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలతో పాటు నిరుద్యోగులకు కల్పించే ఉద్యోగ భృతిని తెలియజేసి ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. పట్టభద్రులకు అండగా కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అందుబాటులో ఉంటుందని కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాలలో ప్రచారం చేసి ఓటు వేసే విధంగా కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు చొరవ చూపాలని కోరారు. మోడీ ప్రభుత్వంలో పేద ప్రజలపై పెను భారం మోపి ప్రజలను మోసం చేశారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సైతం 10 సంవత్సరాల కాలంలో నిరుద్యోగులను పట్టించుకోకుండా హేళన చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు. ప్రతి



కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి పట్టభద్రుని కలిసి ఓటు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య, నిడమానూరు వంశీకృష్ణ, యూత్ నాయకులు సతీష్ , భూక్య రాంబాబు, నాగరాజు, కే జైపాల్, మొండితోక వంశీ, పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోటా డేవిడ్, షేక్ జమిల్ పాష, నకిరేకంటి గోవింద్, షేక్ జానీ, మధు, గోపాల్, ఓబుల లక్ష్మారెడ్డి, వెల్లంకి నరేష్, దర్శి కృష్ణ మొదలవారు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో గద్వాల్ ఆర్టీసీ బస్టాండ్

చిరుజల్లులకేచిత్తడవుతున్న ప్రాంగణం.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.

గద్వాల బస్టాండ్‌లో సమస్యలు తిష్టవేశాయి.

రూ.కోట్లువెచ్చించినిర్మించినప్రయాణప్రాంగణఆవరణంమాత్రందారుణంగాతయారయింది. బస్టాండ్ ప్రాంగణమంతా గుంతలమయంగామారిపోయింది.బస్సులునిలుపేస్థలంలోచినుకుపడిందంటే బురదమయంగా తయారయికనీసంనడవడానికి కూడా కష్టంగా మారింది.ఆర్టీసీఅధికారులు స్పందించి, ఆవరణ ను శుభ్రంగా ఉంచాలని అధికారులుప్రయాణికులు కోరుకుంటున్నారు.



# పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ గెలుస్తుంది -అభ్యర్థి గోమసే శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

పెద్దపల్లి బిజెపి పార్లమెంట్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికలు పూర్తి అయిన సందర్భంగా పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమసా శ్రీనివాస్ పాల్గొన్నారు. గోమస శ్రీనివాస్ మాట్లాడుతూ ,ముందుగా రెండు నెలల నుండి బిజెపి పార్టీ గెలుపు కోసం రాత్రి బవలు పనిచేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు, వారి కష్టం వృధా కాకుండా పెద్దపల్లి పార్లమెంట్ ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని బీజేపీ గెలుస్తుందని అన్నారు.

బిజెపి కి రైతులు, మహిళలు, యువకులు, ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరు కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పది సంవత్సరాలలో సుపరిపాలన పై విశ్వాసంతో ఓటు వేశారు. గెలుపోటములు నిర్ణయించేది కేవలం ఓటర్లు మాత్రమే 100% ప్రతి బూతులో, ప్రతి ఊర్లో బిజెపి గెలవాలని బిజెపికి ప్రజలు స్వతగ ఓటు వేయడం జరిగినది.వారికి పేరుపేరునా ధన్యవాదాలు . అంతకముందు పార్టీల 60 సంవత్సరాల పాలనలో లేని నీతివంతమైన ధర్మబద్ధమైన పాలన మోడీ 10 సంవత్సరాల పాలనలో ప్రజలు చూడడం జరిగిందని, మోడీ ప్రధానమంత్రి ఆయన తరువాత మన దేశ జిడిపి పెరిగిందని ప్రపంచస్థాయిలో అనేక రంగాలలో ముందుకు పోవడం జరిగిందని అన్నారు .ప్రజలకు వారు సమర్ధవంతమైన పాలన బలమైన లీడర్షిప్ ను ఈ భారతదేశానికి వారు అందించారు. వారు మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించి చట్టసభలలో అవకాశం కల్పించారు. దళిత వర్గానికి న్యాయం చేయడమే కాకుండా దళిత వర్గంలో ఉన్నటువంటి ఉపకులాలకు మేలు చేసేలా కమిషన్ లను వేశాడని,తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిగా బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని మాటకు బిజెపి పార్టీ కట్టుబడి ఉన్నది కాబట్టే ఈ పార్లమెంట్లో బీసీలు అత్యధికంగా బిజెపికి ఓట్లు వేయడం జరిగిందని. బడుగు బలహీన వర్గాలకు టిఆర్ఎస్ కాంగ్రెస్ ద్వారా జరగని న్యాయం బిజెపి ద్వారా జరుగుతుందని , పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీకి అండగా ఉన్న పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు, మహిళలకు యువతకు రైతులకు, పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన ప్రతి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపారు.



బిజెపి ప్రభుత్వం బిజెపి రైతులకు అండగా ఉంటుందని, జాతీయస్థాయిలో రైతులను ఆదుకునేది అనేక సబ్సిడీలు ఇచ్చేది కూడా బిజెపి ప్రభుత్వం .ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మంచి చేస్తామని ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కి ఆరు నెలలు అవుతున్నా రైతులకు ప్రజలకు వారి ప్రభుత్వం చేసినది ఏమీ లేదు వారి మాటలే తప్ప రాష్ట్రానికి చేసింది శూన్యం అందుకే ఆరు నెలలలోనే కాంగ్రెస్ పార్టీని విస్మరించి భారతీయ జనతా పార్టీకి ప్రజలు రైతులు ఓట్లు వేయడం జరిగింది అన్నారు

ఈ సమావేశంలో బిజెపి పార్లమెంట్ కన్వినోర్ వెంకటేష్ గౌడ్,బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ ,పార్లమెంట్ కో కన్వినర్ లక్ష్మణ్ యాదవ్ ,తంగెడ రాజేశ్వరరావు, పోల్సని సంపత్ రావు, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, కౌన్సిలర్ రాజం మహంత కృష్ణ, కారంగుల శ్రీనివాస్, పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్ ,ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్ ,పిట్ట వినయ్,పిట్ట భాస్కర్, కుమారస్వామి,హరీష్, మధుకర్, రాజేందర్, కరుణాకర్ ,సతీష్ పలువురు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం-2005 దరఖాస్తుదారుల రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే

రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్ నాయక్
ప్రజా గొంతుక మే 20 ప్రతినిధి:

సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దరఖాస్తుదారులపై దావాలు ప్రసిక్యూట్ చేయకూడదు

సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారులు, ఈ చట్టం అమలు కోసం కృషి చేస్తున్న కార్యకర్తలపై బెదిరింపులు, భౌతికదాడులు, వేదింపులకు పాల్పడే అవినీతిపరులు, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు /పోలీస్ సూపరింటెండెంట్ లను ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఉత్తర్వు (మెమో నెం:33086/ఆర్టీఐ ఎ/జిపిఎం %డ%ఎఆర్/2010, తేది:30-09-2010)జారీ అయ్యింది. జిల్లా కలెక్టరు, పోలీస్ ఉన్నతాధికారులు ఇలాంటి సంఘటనలు జరిగితే వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రికరించి బాధితులను ఆదుకోవాలి, నేరస్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షలు పడేలా చూడాలని ప్రభుత్వం ఆ ఉత్తర్వులో పేర్కొంది. సమాచార హక్కు దరఖాస్తుదారుల వలన, ఉద్యమకారుల వలన తమ అవినీతి బండారం బయట పడుతుందని కొందరు ఉద్యోగులు, అధికారులు వేధింపులకు, దౌర్జన్యలకు దిగుతున్న విషయం ప్రభుత్వం దృష్టి కి వెళ్ళింది.

ఇలాంటి అకృత్యలను నిరోధించడానికి జిల్లా కలెక్టరు, పోలీస్ కమిషనర్ /పోలీస్ సూపరింటెండెంట్ లు ప్రతి నెలా పరిస్థితి సమీక్షి%శీ%చి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఈ విషయానికి విస్తృత ప్రచారం కల్పించి వేధింపులకు చెక్ పెట్టాలని ఆ ఉత్తర్వులో ప్రభుత్వం స్పష్టం చేసింది.అవినీతి, అక్రమ వ్యవహారాలు నడిపే ప్రభుత్వ ఉద్యోగులు తమపై దాడి జరిపే అవకాశం ఉన్నపుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి తమ రక్షణ కోసం తగిన ఏర్పాట్లు చేయమని కొరవచ్చని ప్రజలకు అధికార వర్గాలు తెలియజేయాలి. అవసరమైతే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ /ఇండియన్ పినల్ కోడ్ లకు లోబడి తగిన చర్యలు తీసుకొమని సమాచార హక్కు చట్టం దరఖాదారులు /చట్టం అమలు కోసం పనిచేస్తున్న కార్యకర్తలు కొరవచ్చు. అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు /పోలీస్ సూపరింటెండెంట్ లు ఈ నేపథ్యంలో నమోదైన కేసులను ప్రతి నెలా తప్పాక పరిశీలించాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 21 క్రింద లేక ఈ చట్టం క్రింద రూపొందించిన రూల్స్ ప్రకారం సమాచార హక్కు చట్టాన్ని మంచి కొరకై వినియోగిస్తున్న దరఖాస్తుదారులపై, చట్టాన్ని వినియోగంలోకి తీసుకురావడానికి కృషి చేస్తున్న కార్యర్తలపై ఎలాంటి దావాలు వేయడం, ప్రసిక్యూట్ చేయడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడం కుదరదు. దరఖాస్తుదారు పై చర్యలు తీసుకొనే అధికారం సమాచార కమిషన్ సైతం లేదని న్యూ ఢిల్లీ హైకోర్టు ఒక కేసులో తీర్పు (డబ్ల్యూ.పి. (సి)5688/2010%డ%సిఎం నెం.11183/2010), తేది:12-01-2011) ఇచ్చింది.కావున ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని అందరు ఉపయోగించుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగుతున్న అవినీతి అక్రమాల నిర్మూలన కోసం కృషి చేసి చట్టాన్ని మరింత పటిష్టం చేయవల్సిన అవసరం ఎంత్తేనా ఉంది. అదేవిదంగా ఇలాంటి ప్రత్యేక సమాచారం గురించి అందరిలోనూ అవహన పెంచే విదంగా తగిన చర్యలు తీసుకునే అవసరం ఎంత్తేనా ఉంది అని %ఖీఔ =×% రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్ నాయక్ పేర్కొన్నారు.ప్రజలు సమస్యల పరిస్కారం కొరకు, సలహాలు సూచనలు కొరకు ఈ ఫోన్ నెం 9885122005 ను సంప్రదించగారు



## హాలియా మున్సిపాలిటీ లో రాగి జావా పంపిణి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ అనుముల మండలం హాలియా మున్సిపాలిటీలో దాతృత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 19 మే 2024 ఆదివారం రోజు రాగి జావా పంపిణీ చేయడం జరిగింది ఈ ఎండాకాలంలో నిర్వహిస్తున్న రాగి జావా పంపిణీ కార్యక్రమానికి రాగి జావ దాతగా చిట్టి మల్ల శివ (శివ డైగ్నోష్టిక్స్ ,టి హౌస్ )వారు దాతృత్వ ఫౌండేషన్ రాగి జావా పంపిణీ కార్యక్రమానికి వారు రాగి జావా దాతగా నిలిచి అందించినందుకు వారికి వారి కుటుంబానికి దాతృత ఫౌండేషన్ తరపున దాద్రాత ఫౌండేషన్ బృందం వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## రంగిశెట్టి బ్రహ్మయ్య దశధిన కర్మకు హాజరైన డా.కోట రాంబాబు.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.
ఇరుగు పుల్లారావు

మధిర మండలం దేశినేనిపాలెం గ్రామంలో రంగిశేట్టి బ్రహ్మయ్య ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## చిట్యాల-భువనగిరి రోడ్డు 4 వరుసల రహదారిగా విస్తరణ జరిగేనా.?.




భువనగిరి మే 20 ప్రజా గొంతుక ప్రతినిధి

రాష్ట్రంలోని రెండు ప్రధానమైన జాతీయ రహదారులు హైదరాబాద్ - విజయవాడ మరియు హైదరాబాద్ -భూపాలపట్నం కలిపే అత్యంత రద్దీగా ఉండే ప్రధాన రహదారి చిట్యాల-భువనగిరి అని అందరికీ తెలిసిందే.

వివరాల్లోకి వెళితే... 7 అక్టోబర్ 2015 నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం తుమ్మలగూడెం (ఇంద్రపాలనగరం) వద్ద ఆర్టీసీ బస్సు లారీ ఢీకొన్న ఘటనలో పదిమంది మృత్యువాత పడ్డారు. ఇలా గత కొన్ని సంవత్సరాలుగా ఈ రహదారి గుండా ప్రయాణించే వాహనాల సంఖ్య పెరగడంతో, ఈ ఇరుకైన రహదారి పై నిత్యం రక్తం మోడుతున్న ఘటనలు సర్వసాధారణమే.

2015 సంవత్సరంలో అప్పటి కెసిఆర్ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం ఇంద్రపాలనగరం ఘటనపై కంటి తుడుపు చర్యలు చేపడుతూ, చిట్యాల-భువనగిరి నాలుగు వరుసల రహదారి విస్తరణ హామీని బుట్ట దాఖలు చేసింది.

ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లాకు చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి రహదారుల%డ% భవనాల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారి జిల్లాకు వచ్చి చిట్యాల పట్టణంలో మంత్రి మాట్లాడుతూ..

చిట్యాల భువనగిరి 4 వరుసల విస్తరణ టెండర్ ప్రక్రియ జనవరి 2024 లోపు పూర్తి చేపిస్తానని అన్నారు.కానీ ఇప్పటికీ ఇది కార్యరూపం దాల్చలేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు ఈ రహదారి విస్తరణ చేసి, ప్రమాదాలు జరగకుండా నివారించాలని గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇకపోతే రీజినల్ రింగ్ రోడ్డు (%===%) నిర్మాణంతో సంబంధం లేకుండా, ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం ఏ మేరకు ఈ హామీని నెరవేర్చుతుందో వేచి చూడాలి.

## చెరుకుపల్లి గ్రామ క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీ



ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:

ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ ఆద్వర్యంలో డిండి మండలం చెరుకుపల్లి గ్రామ క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ ఎల్లవేళలా విద్యార్థులకు,యువతకు అందుబాటులో ఉంటుందని అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో ఉత్సాహంగా రాణించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూం సుమిత్ రెడ్డి,ఎస్సీ సెల్ అద్యక్షులు అవుట మల్లేష్, సీపీఐ నాయకులు గోవర్ధన్,

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రేమ్ కుమార్,అడపాల రాంరెడ్డి,మునిని సత్య%శీ%,గోరేటి సోమయ్య,మహమ్మద్ వహీద్, షైక్ చాంద్,నక్క శ్రీను,ముడి శేఖర్,మీసాల ప్రదీప్,ముడి విజయ్, శ్రీను, హనుమంతు, అంబేత్కర్,యువజన సభ్యులు చెరుకుపల్లి స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి వంతెన పై నుంచి వాగులోకి దూసుకుపోయిన కారు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కుదునూరు సమీపంలో స్పీడ్ గా వస్తున్నా కారు అదుపుతప్పి వంతెన పై నుంచి వాగులోకి దూసుకుపోయింది. ప్రమాద సమయంలో కారులో ముగ్గురు ప్రయాణిస్తున్నారు. వీరు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. కారును క్రేన్ సహాయంతో బయటికి తీశారు. వీరు తెల్లవారుజామున వరంగల్ నుంచి భద్రాచలం వైపు వస్తుండగా ప్రమాదం జరిగింది. డ్రైవర్ నిద్ర మాత్తే ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది.

## గళమెత్తే వ్యక్తికి మద్దతు గా ఉండండి..



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్లి

ప్రజా గొంతుక మే 20 ప్రతినిధి సి రం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

వరంగల్ %-% ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా దేవరకొండ పట్టణంలోని ఎల్ఐసి ఆఫీస్ మరియు %వాదీ× ఢీఖఅని% లో పట్టభద్రులను ఓటును అభ్యర్థించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కేతావత్ లాలూ నాయక్ పాల్గొని వారు మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి బీజేపీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి క్రమ సంఖ్య ఒకటిలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వ పక్షాన నిలిచి దేశ యువత భవిత కోసం, భారతదేశ ప్రతిష్టను పెంచడం కోసం అవిశ్రాంతంగా పనిచే మోడీకి మద్దతునిచ్చే పట్టభద్రులుగా ఈ ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రుల పక్షాన నిలబడి, మీ డిమాండ్లను నెరవేర్చడం కోసం, హక్కులను కాపాడడం కోసం పనిచేసే గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అవకాశం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల వెంకటేష్ సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు జల్దా భాస్కర్, సముద్రాల సహదేవ్ పట్టణ ఉపాధ్యక్షులు గంజి హరి, బోడ శ్రీశైలం, కొమ్ము వెంకటయ్య, జెపి, బిక్షపతి తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు


## జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి నీ గెలిపించాలి.బిట్రగుంట

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని మండల ప్రధాన కార్యదర్శి పుగాకు పూర్ణ చందు ఆద్వర్యంలో చర్ల లో పట్టభద్రులకు ఓటర్ స్లిప్స్,కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు సాధం లోకనాధం, నియోజకవర్గ ఫుల్ టైమర్ ప్రభాకర్,యడవల్లి శేష గిరి, చింతూరి విశ్వనాదం, చిడెం జగన్, బందా మధు,



యువ మోర్చా నాయకులు నల్లూరి ఉదయ్,గుమ్మల వేణు తదితరులు పాల్గొన్నారు..




## మహిళా మణులకు ఆహ్వానం.

మహత్యాలను నేర్చుకుందాం-రమేష్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

గాజు పెంకులపై డాన్స్ వేద్దామా? మంటలతో ఆట ఆడుదామా? వేడి నూనెలో కాలే బజ్జీలను చేయితో తీసి ఆరగిద్దామా? నీళ్లలో కరిగిన పసుపు కుంకుమ పొడిపొడిగా తీసి చల్లుదామా? ఇలాంటి ఎన్నెన్నో మహత్యలు అద్భుతాలు, మాయలు, మహిమలు మనము చేసి వాటి వెనకాల ఉండే మర్మాన్ని (సైంటిఫిక్ టెంపర్ ) నితెలుసుకోవడానికి రావాలని విజ్ఞాన దర్శని ఫౌండర్ రమేష్ మహిళలకు పిలుపునిచ్చారు.మాయలు మహిమలు గుట్టురట్టు చేస్తూ నేర్పే వర్క్ షాప్ విజ్ఞాన దర్శిని టి.పి.ఎస్.కె ఆధ్వర్యంలో కేవలం మహిళల కోసమే ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామన్నారు.ఈ వర్క్ షాప్ మే నెల 26 వ తేది ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాదు బాగ్ లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందన్నారు,ఈ వర్క్ షాప్ లో పాల్గొనాలనుకునే మహిళలు విజ్ఞాన దర్శని భద్రాచలం డివిజన్ మెంబర్ సత్యనారాయణ ఫోన్ నెంబర్ 9494596539 కు కాల్ చేసి మీ పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

## చర్ల మండలంలో ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో కామ్రేడ్ బి ఎస్ రామయ్య భవన్ లో పుచ్చలపల్లి లో సుందరయ్య 39వ వర్ధంతి ని సిపిఎం సీనియర్ నాయకులు ఉయిక రామకృష్ణ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. అనంతరం సిపిఎం రాష్ట్ర నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. స్వతంత్ర పోరాటంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ఆవిర్భావ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు.

## తీన్మార్ మల్లన్న ను గెలిపించాలని కోరుతూ గ్రాడ్యుయేట్స్ ను కలిసిన నాయకులు



ప్రజా గొంతుక ప్రతినిధి/కొమురవెల్లి:

మండలంలోని తపస్ పల్లి గ్రామంలో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి,కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆదేశానుసారం ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి,చట్టసభలకు పంపించడం ద్వారా ఒక ప్రశ్నించే గొంతుకను ముందుండి నడిపించిన వారవుతాం అని గ్రామంలోని ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ని కలిసి మల్లన్న గెలుపు యొక్క ఆవశ్యకతను వివరిస్తూ వారి యొక్క మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్న కి వేయాలని విన్నవించడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంకణాల ప్రవీణ్ కుమార్,తపాస్ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నరసింహులు,తీన్మార్ మల్లన్న టీం నుండి పుట్ట రమేష్,అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏల సత్యనారాయణ,రుద్రారం సిద్ధులు,పోచబోయిన లక్ష్మణ్,ఈగ కరుణాకర్,ములుగు చంద్రమౌళి తదితరులు పాల్గొనడం జరిగింది.

# పట్టభద్రులు,మేధావులు ఆలోచన చేసి ప్రశ్నించే గొంతుకనే గెలిపించాలి

- జనగామ జిల్లా కేంద్రంలో 2 ఎకరాల విస్తీర్ణంలో మోడల్ లైబ్రరీని నిర్మిస్తా

-పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి గుగులోత్ సంతోష్ నాయక్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



పట్టభద్రులు,మేధావులు ఆలోచన చేసి ప్రశ్నించే గొంతుకనే గెలిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి గుగులోత్ సంతోష్ నాయక్ అన్నారు.జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట,జిల్లా గ్రంధాలయం,జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టభద్రులను కలిసి ఈ నెల 27 వ తారీఖు నాడు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పకుండా నా క్రమసంఖ్య 51 వ నెంబర్ గూగులోత్ సంతోష్ నాయక్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి సంతోష్ నాయక్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి చాలామంది పట్టబద్రులు చదివి ఉన్నప్పటికీ ఏ ప్రభుత్వం కూడా ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగులను కూలీలుగా మారుస్తున్నారని ఈ పార్టీలకు స్వస్తి పలికి తనకు అవకాశం ఇస్తే తప్పకుండా ప్రజల, నిరుద్యోగుల సమస్యలను నా సమస్యలుగా పరిగణలోకి తీసుకొని అసెంబ్లీలో మాట్లాడుతూ పట్టభద్రులందరికీ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయం జరిగే విధంగా నా యొక్క కార్యచరణ ప్రణాళిక ఉంటుందని జిల్లా కేంద్రంలో ఉన్న లైబ్రరీ శిథిలావస్థకు చేరుకుందని దాంట్లో కనీస వసతులు కూడా లేవని ఎమ్మెల్సీ గా గెలుపొందిన వెంటనే 2 ఎకరాల విస్తర్ణంలో అన్ని వసతులతో మోడల్ లైబ్రరీ ని నిర్మిస్తానాని అన్నారు.పార్టీలు కాకుండా ఇండిపెండెంట్ గా మీకోసం నీ యొక్క భవిష్యత్తు కోసం వస్తున్నానని ఆ దిశగా మన యొక్క లక్ష్యం,ఆలోచన ఉంటుందని పార్టీల పట్టభద్రుల హక్కులు సాధించడమే తన యొక్క ప్రధాన అజెండగా తెలిపారు.వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాలో ఉన్న పట్టభద్రులందరూ తప్పక అవకాశం కల్పిస్తే భవిష్యత్తులో మీకోసం పోరాటం చేయడానికి మరియు అహర్నిశలు కష్టపడడానికి ముందుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జనగామ జిల్లా అధ్యక్షుడు దరావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## అయుష్ కరాటే అకాడమీ విద్యార్థి పున్న శ్రీజన్ ప్రతిభ



ప్రజా గొంతుక మే 20 ప్రతినిధి:

సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

%హీక్% 19 న గోవా నందు అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలను జి. సాయి కుమార్ నిర్వహించగా,ఈ పొట్టిలలో 5దేశాల మరియు 15 రాష్ట్రల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.నల్గొండ జిల్లా, దేవరకొండ పట్టణం, నుంచి అయుష్ కరాటే అకాడమీ విద్యార్థి పున్న శ్రీజన్ పొట్టిలలో పాల్గొని ఇండివిడ్యుఅల్ కట విభాగం లో గోల్డ్ మెడల్ (ప్రథమ స్థానం) మరియు వెపన్ కట విభాగం లో సిల్వర్ మెడల్ (ద్వితీయ స్థానం)ను కైవసం చేసుకొనగా, విజేతగా నిలిచిన శ్రీజన్ ని సినీ హీరో, కరాటే లెజెండ్ శ్రీ డాఎఎ సుమన్ తల్వార్ గారు మెడల్స్ ట్రోఫీ మరియు సర్టిఫికెట్ ను అందించారు,మరియు అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలో పాల్గొనెల ప్రస్తహించిన తల్లిదండ్రులను కిరణ్ కుమార్, భవాని అయన అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా అయుష్ కరాటే అకాడమీ ఫౌండర్ %ఁ%డైరెక్టర్ టి. చైతన్య తమ విద్యార్థులు అనేక జాతీయ స్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి పొట్టిలలో విజేతలుగా నిలుస్తు దేవరకొండ పట్టనానికే వాణ్ణేను తీచే విదంగా కష్టపడుతున్న విద్యార్థిని విద్యార్థుల విషయం చాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు.

## మంచి నీటి సమస్యకై బావి పూడిక



## పూడిక పనులను పర్యవేక్షిస్తున్న ఎంపీటీసీ చెలిమిళ్ళ ఆనందం, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో చాలా రోజుల నుండి నీటి సమస్యతో ప్రజలు సతమతమౌతున్నారు.నీటి సమస్య గురించి ఎంపీటీసీ సూచన మేరకు ప్రజలందరికీ నీటి సమస్య తీర్చేందుకు గత 15 రోజుల నుండి బావి పూడిక ద్వారా నిరంతరం ప్రజలకు నీరు అందే విధంగా బావి పూడిక పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ విషయం పట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డిని అడిగి తెలుసుకోవడం జరిగింది.వెంటనే కార్యదర్శి ఆ యొక్క పనులను పర్యవేక్షిస్తూ ప్రజలు ఎవరు కూడా అధైర్య పడవద్దని రెండు రోజులో ప్రజల యొక్క నీటి సమస్య పరిష్కరం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ చంద్రకళ, మండల సోషల్ మీడియా కొడుదుటి భాను, వాటర్ మెన్ యాదయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

## నృత్య కారిని అంజన శ్రీ కి ఆర్థిక సాయం




ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ పట్టణానికి చెందిన బాల నృత్యకారుని బొమ్మ కంటి అంజన శ్రీ కి విశ్వశాంతి ఉన్నత పాఠశాల అధినేత మచ్చ గంగాధర్ ఆర్థిక సాయం అందజేశారు. వికలాంగురాలు అయినప్పటికీ సాంస్కృతిక సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మండల జిల్లా రాష్ట్ర ఖ్యాతిని జాతీయస్థాయిలో ఇనుమడింప చేసిన అంజన శ్రీ కి అండగా ఉండేందుకు తాను ఈ ఆర్థిక సాయం అందజేసినట్లు విశ్వశాంతి అధినేత మచ్చ గంగాధర్ తెలిపారు. నాట్య కళాకారుని సుధా చంద్రన్ ను ఆదర్శంగా తీసుకొని కూచిపూడి నాట్యంలో అత్యంత ప్రతిభ కనబరుస్తున్న అంజన శ్రీ కి తన వంతు సహకారం అందివ్వడం జరుగుతుందని మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి అంజనా శ్రీ కళల్లో మరింత రాణించే విధంగా అండగా ఉండేందుకు ఆర్థిక సాయం అందివ్వాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా అంజనా శ్రీ తండ్రి నాగరాజుకు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ పాల్గొన్నారు.

## జిఎంఆర్ ట్రస్ట్ సందర్శన





ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ పట్టణంలోని జిఎంఆర్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న వృత్తి విద్యా సర్ఫికెట్ కోర్స్ లో నైపుణ్యం పొందుతున్న ట్రస్ట్ విద్యార్థులని వనవాసి కళ్యాణ పరిషత్ అఖిల భారత ఇతరక్ష ప్రముఖ్ గిరీష్ గిరిజన గ్రామాల పర్యటనలో భాగంగా ఈ రోజు ట్రస్ట్ నీ పర్యవేక్షించి ట్రస్ట్ ద్వారా లబ్ధి పొందుతూ ఉపాధి చెందిన విద్యార్థులతో సమావేశమై వారి బాగోగులు ట్రస్ట్ నిర్వహణతో వారికి చేకూరిన లాభాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట సుప్రీం కోర్టు అడ్వకెట్ శైన్ జీ, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కేంద్ర సింగ్, డా.రాజారెడ్డి, కల్లెడ ధర్మపురి, ట్రస్ట్ ప్రిన్సిపల్ మహేష్, టీచర్ నాగేందర్, ప్రమోద్, వనవాసి గిరిజన నాయకులున్నారు.

## సేవ రత్న జాతీయ అవార్డు కు ఎంపికైన సయ్యద్ అజ్మతుల్లా

ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:




దేవరకొండ పట్టణం ఎన్టీఆర్ కాలనీకి చెందిన సయ్యద్ అజ్మతుల్లా సేవా రత్న జాతీయ అవార్డుకు ఎంపిక గత 30 సంవత్సరాలు నుండి వివిధ సేవ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని సేవా కార్యక్రమాలు చేసిన అజ్మతుల్లా కు బహుజన సాహితి అకాడమీ గుర్తించి సేవరత్న జాతీయ అవార్డు 2024 ఎంపిక చేశారు. బహుజన సాహితి అకాడమీ అవార్డు సెలక్షన్ కమిటీ చైర్మన్ మరియు బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు అహ్వాన పత్రాన్ని హైదరాబాద్లోనే బహుజన సాహితీ అకాడమీ జాతీయ కార్యాలయంలో ఆయనకు అందజేశారు.ఈ సంవత్సరం జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూణేలో నిర్వహించే బహుజన రైటర్స్ నాలుగవ సమావేశం సందర్భంగా సేవ రత్న నేషనల్ అవార్డును అందజేయ నున్నట్టు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కాన్ఫరెన్స్ లో మహారాష్ట్ర,మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్,గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరవుతారని తెలిపారు.ఈ అవార్డు సెలెక్ట్ చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మరియు బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి అవార్డును సెలెక్ట్ చేసినందుకుగాను మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు సేవ చేస్తానని సయ్యద్ అజ్మ తుల్ల తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యరి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

## -మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి అన్నారు. సోమవారం డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం వరంగల్ -ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్నకు గ్రామ గ్రామాన ప్రతీ ఒక్కరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఉద్దేశంతో జనగామ మండల ముఖ్య నాయకుల సమావేశంను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్వల నర్సింగ్ రావు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్,తీన్మార్ మల్లన్న టీం నియోజకవర్గ ఇంచార్జి అఖిల్ పాషా,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బడికి కృష్ణ స్వామి,దాసరి శేఖర్, ఎదునూరి రవీందర్,కృష్ణ, చిరంజీవి,ప్రభాకర్,ప్రకాష్,రఘు,



ప్రవర్ధన్,అరవింద్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొని సమావేశం విజయవంతం చేశారు.

# సేవ రత్న జాతీయ అవార్డు కు ఎంపికైన సయ్యద్ అజ్మతుల్లా

ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:

దేవరకొండ పట్టణం ఎన్టీఆర్ కాలనీకి చెందిన సయ్యద్ అజ్మతుల్లా సేవా రత్న జాతీయ అవార్డుకు ఎంపిక గత 30 సంవత్సరాలు నుండి వివిధ సేవ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని సేవా కార్యక్రమాలు చేసిన అజ్మతుల్లా కు బహుజన సాహితి అకాడమీ గుర్తించి సేవరత్న జాతీయ అవార్డు 2024 ఎంపిక చేశారు. బహుజన సాహితి అకాడమీ అవార్డు సెలక్షన్ కమిటీ చైర్మన్ మరియు బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు అహ్వాన పత్రాన్ని హైదరాబాద్లోనే బహుజన సాహితీ అకాడమీ జాతీయ కార్యాలయంలో ఆయనకు అందజేశారు.ఈ సంవత్సరం జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూణేలో నిర్వహించే బహుజన రైటర్స్ నాలుగవ సమావేశం సందర్భంగా సేవ రత్న నేషనల్ అవార్డును అందజేయ నున్నట్టు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కాన్ఫరెన్స్ లో మహారాష్ట్ర,మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్,గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరవుతారని తెలిపారు.ఈ అవార్డు సెలెక్ట్ చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మరియు బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి అవార్డును సెలెక్ట్ చేసినందుకుగాను మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు సేవ చేస్తానని సయ్యద్ అజ్మతుల్ల తెలిపారు.




## ఏదిపడితే అది చెప్పి తప్పించుకుంట..

# అంటే ప్రజలు నీ భరతం పడతారు.

## - సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇస్లావత్ శీను నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

సీఎం రేవంత్ బిల్డింగ్ పర్మిషన్ కి ఎస్.ఎఫ్.టి కి 75 రూపాయలు వసూలు చేస్తున్నారని సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇస్లావత్ శీను నాయక్ ఆరోపించారు. సోమవారం ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు.రేవంత్ ఇచ్చిన హామీలు అమలు చేయలేరని, ఏదిపడితే అది చెప్పి తప్పించుకుంట అంటే ప్రజలు నీ భరతం పడతారని ఆయన వ్యాఖ్యానించారు. అతి తక్కువ కాలంలో ప్రజలచేత చీకొట్టించుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన మండిపడ్డారు. కమీషన్ల దుకాణాలు ఓపెన్ చేశారని, ప్రభుత్వపరమైన ఆదాయాన్ని పెంచేదానికంటే వాళ్ళ ఆదాయం ఎలా పెంచుకోవాలో ఆలోచన చేస్తున్నారని ఆయన అన్నారు. హైదరాబాద్ లో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ లో ఎస్.ఎఫ్.టి కి 75 రూపాయలు వసూలు చేయాలని ఫిక్స్ అయిందని.. రైట్ రాయల్ ట్యాక్స్ లెక్క.. ముగ్గురు మనుషులని పెట్టి వారు చెప్తేనే పర్మిషన్ ఇచ్చేటట్లుగా.. ఆ ముగ్గురికి డబ్బులు చెల్లించాలని నిర్ణయం జరిగినట్టు తెలుస్తుందన్నారు.అంతేకాకుండా..'పెరుగుట విరుగుట కొరకైనట్లు కేసీఆర్ కూడా ఇలానే చేసి ఖతమయ్యారు. కెసిఆర్ జుట్టులో నుంచి పుట్టిన అంటే ఏదో అనుకున్నాం.. రేవంత్ రెడ్డి ఇదేనా నువ్వు చేసే పని. పోయేకాలం ఇలానే ఉంటుంది. అతి తక్కువ కాలంలో అతి ఎక్కువ డబ్బులు వసూలు చేసింది రేవంత్ రెడ్డి నే. రిజిస్ట్రేషన్ ఆదాయం కోసం భూముల రేట్లు పెంచాలనే ఆలోచన సరి అయినది కాదు. ప్రధానమంత్రి, హోంమంత్రి ఇక్కడికి వచ్చి తెలంగాణలో డబుల్ ఆర్ టాక్స్ వసూలు చేయబడుతుంది.. 360 డిగ్రీస్ లో పరిశీలన చేస్తున్నాం కేర్ ఫుల్ గా ఉండండి అని ఇప్పటికే హెచ్చరికలు చేసి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ తన నైజాన్ని, పాత స్వభావాన్ని మళ్లీ ప్రదర్శిస్తుంది. ఇచ్చిన హామీలు అమలు చేయడం దేవుడు ఎరుగు.. మహిళలకు 2500 రూపాయల ఊసేలేదు. నాలుగువేల పెన్షన్ మాటే లేదు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానన్న తన మాట విశ్వసించరని దేవుళ్ళ మీద ఒట్టుపెట్టి చెప్తున్నారు. రూపాయి ఖర్చు కానీ రేషన్ కార్డు కూడా ఇవ్వలేక అభాసు పాలైనారని అసహ్యించుకుంటున్నారు. బిల్డింగ్ ల కోసం, భూముల విషయంలో ఇచ్చిన రిలాక్షేశన్ విషయంలో పాతవారిని మళ్లీ పిలిపించుకొని పాత ప్రభుత్వం 100 రూపాయలు వసూలు చేస్తే ఈయన 200 రూపాయలు వసూలు చేస్తూ.. డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారు. మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి దగ్గరే ఉంది ఇప్పటివరకు ఒక అనుమతి ఇవ్వడం లేదు. రియల్ ఎస్టేట్ కుప్పకూలిపోయింది. ప్రభుత్వ ఆదాయ వనరులు రోజురోజుకు తగ్గిపోతున్నాయి. రిజిస్ట్రేషన్లు తగ్గిపోయాయి. తెలంగాణ ఆర్థిక ప్రగతి పురోగమనంలో కాకుండా మందగించిపోయింది. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే పరిస్థితి ఏది. శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీని నిలదీసే శక్తి ఒక్క బిజెపికి మాత్రమే ఉంది. రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరుల కుటుంబాలు ఇన్వాల్వ్ అవుతున్నాయి. సర్పంచులు చేసిన పనులకు, కాంట్రాక్టు పనులు చేసిన వారికి బిల్లులు రావడం లేదు. 10 శాతం లంచాలు ఇస్తే తప్ప బిల్లులు రాని పరిస్థితి ఉంది. డబ్బులు తప్ప వేరే పని లేదు. అతి తక్కువ కాలంలో అతి ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు. అన్ని డిపార్ట్మెంట్ల వారు దుకాణాలు ఓపెన్ చేశారు. పది సంవత్సరాల కరువు ఒకేసారి నింపుకునేలా పోటీపడుతున్నట్లు కనిపిస్తున్నారు. పంటలు ఎండిపోయినయ్ మోటర్లు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయి అయినా వాటిని పట్టించుకోవడం లేదు. 500



బోనస్ దేవుడు ఎరుగు.. 40 కిలోల బస్తాకి నాలుగు కేజీలు కటింగ్ పెడుతున్నారు. వారి సొంత పనులు తప్ప రైతులకు మహిళలకు ఏం జరుగుతుందో చూసే నాథుడే లేడు. అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరుతున్నాము. బాధ్యత కలిగిన పౌరులుగా పట్టభద్రుల నియోజకవర్గంలో ప్రేమేందర్ రెడ్డి గారిని గెలిపించాలని కోరుతున్నాను. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరు ఊహించని, సర్వేసంస్థలకు అందని ఫలితాలు రాబోతున్నాయి. ఈ ఎన్నికలు దేశరక్షణ, అంతరంగిక భద్రత, పురోగమనం, ప్రతిష్ట ఔన్నత్యం ఇవన్నీ ఉండాలంటే మోడీ గారే ప్రధాని కావాలని కృత నిశ్చయంతో టెలిపతి పద్ధతిలో ఒకరికి ఒకరు చెప్పుకొని ప్రజలు ఓట్లు వేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా యువకులు, చదువుకున్న వారు సంపూర్ణంగా బిజెపిని ఆశీర్వదించి గెలిపిస్తారని విశ్వాసం ఉంది.' అని సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇస్లావత్ శీను నాయక్ వ్యాఖ్యానించారు.

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ...

### - జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

ప్రజా గొంతుక పెద్దపల్లి :

**జూలై 3 నుంచి జూలై 12 వరకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు (సంగీతకారుడు) రిక్రూట్మెంట్ ర్యాలీ 3 ఎ.ఎస్.సి ఎయిర్ ఫోర్స్ సంస్థ కాన్పూర్, 7 ఎ.ఎస్.సి, 1 కబ్బన్ రోడ్, బెంగళూరు (కర్ణాటక) లలో పాల్గొనడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు**

**పెళ్లి కాని భారతీయ పురుషులు - ఆడవారి కోసం అగ్నివీర్వాయుడు (సంగీతకారుడు) కోసం రిజిస్ట్రేషన్ ఆధారిత రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహిస్తోందన్నారు. దీనికి సంబంధించి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ 3 ఎయిర్మెన్ సెలక్షన్ సెంటర్, కాన్పూర్, 7 ఎయిర్మెన్ సెలక్షన్ సెంటర్,బెంగుళూరులో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ద్వారా అగ్నివీర్ వాయు (మ్యూజిషియన్) ఇంటెక్ 01/2025 రిక్రూట్మెంట్ కోసం జాబ్ నోటిఫికేషన్ జారీ చేయబడిందని అన్నారు అగ్నిపథ్ పథకం ప్రవేశంతో, క్లరికల్/టెక్నికల్ కేడర్లో ఉద్యోగ అవకాశం ఇప్పుడు 4 సంవత్సరాల సర్వీసుకు పరిమితం చేయబడుతుందని, అభ్యర్థులలో 25 శాతం మందికి శాశ్వత ప్రవేశం కల్పించబడు తుందని అన్నారు అభ్యర్థి అవివాహితులై, 02 జనవరి 2004 నుంచి 02 జూలై 2007 (రెండు తేదీలు కలుపుకొని) మధ్య జన్మించి ఉండాలని, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల/బోర్డు నుండి కనీస పాస్ మార్కులతో మెట్రిక్యులేషన్/ 10వ తరగతి ఉత్తీర్ణత లేదా సమాన విద్య కలిగి ఉండాలని, అభ్యర్థులు టెంపో, పిచ్, ఒక పూర్తి పాట పాడడంలో ఖచ్చితత్వంతో సంగీతంలో ప్రావీణ్యం కలిగి ఉండాలని, వారు ఒక ప్రిపరేటరీ ట్యూన్, ఏదైనా సంజ్ఞామానాలను అంటే స్టాఫ్ నొటేషన్/టాబ్లేచర్/టానిక్ సోల్ఫా/ హిందుస్తానీ, కర్నాటిక్ మ్యూజిక్ మొదలైనవాటిని ప్రదర్శించగలగాలని తెలిపారు**

**ఆసక్తి అర్హత గల అభ్యర్థులు 22 మే , 2024 ఉదయం 11 గంటలకు నుండి 05 జూన్ రాత్రి 11 గంటల వరకు వెబ్ పోర్టల్ %ష్ట్రజూం://ఖస్త్రఅఅజూఫ్ష్త్రఋఎబ.ఎఋఎ.అఅ%లో రిక్రూట్మెంట్ ర్యాలీలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు**

**రిక్రూమెంట్ ర్యాలీకి సంబంధించి పూర్తి వివరాల కోసం %ష్ట్రజూం:// వెబ్ సైట్ ను సందర్శించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.**

## అలసేరి శ్రుతి 30వ జయంతి సందర్భంగా రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

కీర్తిశేషులు అలసేరి శ్రుతి 30వ జయంతి సందర్భంగా వారి తల్లిదండ్రులు అలసేరి శ్రీనివాస్ భాగ్యలక్ష్మి లు,శ్రేయ,ఉదయ్ కిరణ్ జనగామ పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఘనంగా శృతి ని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు సల్ల మహేష్,మద్దెల కార్తిక్,బొట్ల సాయి,పండుగ నరేష్,వేంపటి అజయ్,అఫ్రోజ్,పోతుల రేవంత్ కుమార్,చందు తదితరులను అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్,ముఖ్య సలహాదారుడు వంగ భీమరాజ్ లు అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన డా.అలసేరి శృతి గారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భాగంగా సమాజంలో నిలువ నీడలేని నిరాశ్రయులకు,అనాథలకు అన్నదానం వస్త్రదానం చేసి అక్కున చేర్చుకోవాలని సందర్భమైన ఏదైనా సంవత్సరంలో ఒక రోజైన ప్రజలు,యువత ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు.

## దేశం మార్పు దిశగా పయనిస్తోంది

### టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రజలు అండగా నిలిచారని, దేశం ప్రస్తుతం మార్పు దిశగా పయనిస్తోందని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి తెలిపారు.ఈ మేరకు ఆమె సోమవారం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'మొదటి నాలుగు దశల ఎన్నికల్లోనే బీజేపీని ప్రజలు ఓడించారు. దేశం ద్వేషపూరిత రాజకీయాలతో విసిగిపోయింది. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించుకునేందుకు ప్రజలు ఓటు వేస్తున్నారు' అని పేర్కొన్నారు.

ఉద్యోగాల కోసం యువత, ఎంఎస్పీ, రుణ మాఫీ కోసం రైతులు, ఆర్థిక స్వాతంత్ర్యం, భద్రత కోసం మహిళలు, న్యాయమైన వేతనాల కోసం కార్మికులు ఎంతగానో ఎదురు చూస్తున్నారని తెలిపారు. దేశ ప్రజలు ఇండియా కూటమికి మద్దతు తెలిపారని చెప్పారు. త్వరలోనే దేశంలో మార్పు రాబోతుందని స్పష్టం చేశారు. కాగా, ఐదో దశలో భాగం ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరిగింది. దీనిలో రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న రాయ్ బరేలీ నియోజకవర్గం కూడా ఉంది.

## శ్రీ సీతారామచంద్ర స్వామి ఆటో యూనియన్ అడ్డా ఏర్పాటు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

మండల పరిధిలో ని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పర్ణశాల వద్ద శ్రీ సీతారామ ఆటో యూనియన్ అడ్డా ఏర్పాటు చేశారు. ఈ అడ్డ ఆటో యూనియన్ అధ్యక్షులు గా పానుగంటి శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు గా పిల్లి.సుబ్రమణ్యం,కార్యదర్శి గా తంతరపల్లి నాగేశ్వర రావు లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## మే 21న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు...

### - జెడ్పీ సి.ఈ.ఓ. నరేందర్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

మే 21న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించ నున్నట్లు జెడ్పీ సి.ఈ.ఓ. కె.నరేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు

మే 21న ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 1వ, 2వ, 4వ, 7వ స్థాయి కమిటీ సమావేశం జెడ్పీ చైర్మన్ పుట్టా మధూకర్ అధ్యక్షతన,అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 3వ, 5వ, 6వ స్థాయి కమిటీ సమావేశం సంబంధిత స్థాయి సంఘం అధ్యక్షుల అధ్యక్షతన%ఎ% నిర్వహించనున్నట్లు, ఈ సమావేశాలకు గౌరవసభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశానికి సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జెడ్పీ సిఈఓ ఆ ప్రకటనలో కోరారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### వలిగొండ ఎస్సై డి. మహేందర్

**భువనగిరి మే 20 . ప్రజా గొంతుక ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలంలో సోమవారం వలిగొండ ఎస్సై డి మహేందర్. వాహన తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్ డ్రైవింగ్ చేస్తే. హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని..ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్య తీసుకుంటామని అన్నారు ఆయన వెంట పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భార్యను కడతేర్చిన భర్త



**-ఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళ్ళితే...**

**ప్రజా గొంతుక అదిలాబాద్ జిల్లా ( ప్రతినిధి ):-**

మద్యానికి బానిసై భార్యను కడతేర్చిన ఘటన ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడ మండలంలో చోటుచేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఇంద్రవెల్లి మండలం సట్వాజిగూడకు చెందిన రేణుక (29) తో ఇచ్చోడ మండలం జున్ని గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన గుట్టే వెంకటితో 2015 వ సంవత్సరంలో వివాహం జరిగింది. కొద్దీ సంవత్సరాలు సుఖంతంగా సాగిన కాపురంలో 8 సంవత్సరాల తర్వాత కూతురు జన్మించింది. తండ్రి ఉత్తం, చిన్నాన్న శివాజీ తో కలిసి వెంకటి గాంధీనగర్ గ్రామంలో నివాసం ఉంటున్నారు. వెంకటి మద్యం సేవించి రోజు భార్య రేణుకతో గొడవ పడుతుండేవాడు. దీంతో రేణుక పుట్టింటికి వెళ్ళిపోయింది. తర్వాత వెంకటి పెద్దల సమక్షంలో వారి కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి మళ్లీ తిరిగి భార్య రేణుకను ఇంటికి తీసుకువచ్చాడు. అయితే ఐదు నెలల క్రితం వెంకటి తల్లి మృతి చెందింది. బీమా డబ్బులు ఐదు లక్షల రూపాయలు వచ్చాయి. ఆ డబ్బులతో వెంకటి కొత్త ఇల్లు నిర్మాణం చేపట్టాడు. నిత్యం తాగుతూ ఆ డబ్బులతో జల్సాలు చేస్తున్నాడని అతని భార్య రేణుక డబ్బులు ఖర్చు చేయొద్దని భర్త వెంకటిని వారించేది. ఈ డబ్బులు చాలకపోతే మేకలను అమ్ముతాను అనగా ఇదే విషయమై భార్య భర్తలు శనివారం రాత్రి గొడవపడ్డారు. వెంకటి భార్య రేణుకను తాడుతో బిగించగా.. రేణుక చనిపోయింది. వెంకటి పరారయ్యాడు. ఆదివారం ఉదయం 6 గంటలకు మాధవ్. చరవాణిలో మృతురాలి సోదరుడు కేంద్రే సాయినాథ్ కు రేణుక ఇంటిలో చనిపోయి ఉన్నదని తెలిపాడు. వెంటనే మృతురాలి సోదరుడు కేంద్రే సాయినాథ్ వచ్చి చూడగా.. రేణుక మెడకు తాడుతో గట్టిగా బిగించి ఉండగా ఊపిరాడక చనిపోయిందని గమనించాడు. మృతురాలి సోదరుడు కేంద్రే సాయినాథ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. మృతురాలికి ప్రస్తుతం నాలుగు నెలల పాప ఉంది. చిన్నారిని చూసి, పలువురు కంటితడిపెట్టారు.

## వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**-ఎంపీటీసీ మడకం విజయ**

**ప్రజా గొంతుక మే 20 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి**

ముత్యాలంపాడు,జగన్నాథపురం నడుమ నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గంగారం ఎంపీటీసీ మడకం విజయ డిమాండ్ చేశారు.సోమవారం ఆమె స్తానిక నాయకులతో కలిసి వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు.వంతెన నిర్మాణం నత్తనడకన సాగుతుందని,వర్షాకాలం సమీపిస్తున్న ఇంకా పిల్లర్స్ కూడా భూమి నుండి పైకి రాలేదని,ఇట్లయితే వానాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు తప్పవన్నారు.వంతెన నిర్మాణ పనుల్లో వాడుతున్న ఇసుక నాణ్యంగా లేదని,నిబంధనలు ప్రకారం గోదావరి ఇసుక వాడాల్సి ఉండగా,అందుకు విరుద్ధంగా నాణ్యత లేని వాగులోని ఇసుక ను వాడుతున్నారని ఆరోపించారు.ఈ విదంగా కడితే వంతెన ఎంతకాలం మన్నుతుంది ప్రశ్నించారు.సంబందిత అధికారులు పనులు దగ్గర ఉండి నాణ్యంగా చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మడకం నరసింహారావు,మడకం రవి విలేకరి ఈసం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మానలేక వ్యక్తి మృతి

**మనోహరాబాద్ 20మే(ప్రజా గొంతుక)**



మద్యం మానలేక ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే గ్రామానికి అబ్బ దాసరి పోషయ్య(55) అనే వ్యక్తి తాగుడుకు బానిసయ్యాడు.ఈ నెల 18న రోజు వారి లాగే తాగి రాత్రి ఇంటికి రాగా,అతని కుటుంబ సభ్యులు తాగుడు మానమని,ఆరోగ్యం చెడిపోతుందని అతనికి చెప్పిగా,నా ఇష్టం వచ్చినట్లు తాగుతానని వాదించాడు.ఆ రాత్రి అందరూ తిని పడుకొన్నారు.మరుసటి రోజు ఉదయం 7 గంటలకు అతను ఇంట్లో వాంతులు చేసుకుంటూ ఉండగా అనుమానం వచ్చి కుటుంబ సభ్యులు అడగగా తాను గడ్డి మందు తాగానని చెప్పిడంతో వెంటనే అతన్ని తూప్రాన్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకపోగా అతన్ని పరిశీలించిన వైద్యులు సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తీసుకుపొమ్మని సూచించారు.గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం 1:45 గంటలకు అతను చనిపోయాడు.మద్యం మానలేక పురుగుల మందు తాగి చనిపోయాడని అతని కుమారుడు అబ్బ దాసరి స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

## కఠిన చర్యలు తీసుకోవాలి.

**ఐద్వా కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకు రాళ్లు.**

**ప్రజా గొంతుక న్యూస్/ నల్లగొండ జిల్లా :**



నల్లగొండ జిల్లా, మిర్యాలగూడ మండలం ,ఉట్లపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నీ కఠినంగా శిక్షించాలని ఐద్వా. జిల్లా సహాయ కార్యదర్శి. పాదురు గోవర్ధన. ,కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కోడి రెక్క రాధిక., మాడుగుల పల్లి. ఐద్వా మండల కార్యదర్శి తంగెళ్ల నాగమణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు పెంటమల్ల సుకన్య.,వేములపల్లి మాజీ జెడ్పిటిసి చింతకుంట్ల లక్ష్మమ్మ, కెవిపిఎస్ సభ్యురాలు శైలజ నిందితుని కఠిన శిక్ష. పడేవిధంగా చూస్తామని బాధిత తల్లిని పరామర్శించడం జరిగింది నిందితుడికి కఠిన.శిక్ష పడే విధంగా చూస్తామని చెప్పడం జరిగింది.

# నిర్దేశిత లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలి...





**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి. కర్ణన్**

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

జిల్లాలో యాసంగి పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ రాష్ట్ర సంచాలకులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి. కర్ణన్ అన్నారు సోమవారం వైద్య, ఆరోగ్య శాఖ రాష్ట్ర సంచాలకులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి. కర్ణన్ అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆర్.వి. కర్ణన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు

యాసంగి సీజన్ లో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, ధాన్యం కొనుగోలు పూర్తి చేసిన తర్వాత కొనుగోలు కేంద్రాలను మూసివేయాలని, అకాల వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఆదేశించారు

అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్ఫాలిన్

## సకలం లో ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లించాలి ములుగు జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ



**ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.**

ములుగు మే 20 :ఉపాధి హామీ పథకం లో పనులు చేసిన కూలీలకు సకలం లో డబ్బులు చెల్లించే విధంగా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థలు పి.శ్రీజ డి ఆర్ డి ఏ శ్రీనివాస్ కుమార్ తో కలిసి ఉపాధి హామీ పథకం పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పని లో కూలీల సంఖ్య పెంచే విధంగా చూడాలని, దినసరి వేతనం 250 రూపాయలు కల్పించే విధంగా చూడాలని అన్నారు. ఉపాధి హామీ పనుల పెండింగ్ బిల్లులన్నీ చెల్లించాలని, అర్హతలు ఉన్న వారందరికీ పనులు కల్పించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను ఫీల్డ్ కు వెళ్లి తనిఖీ చేయాలని , ఎలాంటి అవకతవకులు లేకుండా ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న కూలీల లెక్కలు ఉండాలని ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో కూలీలకు తాగు నీరు, ఎండ వేడిమి తగలకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీడీ వెంకట నారాయణ , ఎంపీడీవో లు, ఎపిఓ లు , ఈ సి లు, టెక్నికల్ అసిస్టెంట్ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శరీరదానానికి అంగీకారం తెలిపిన ఆదర్శ మహిళ.

**ప్రజాగొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు**



మధిర నాగేంద్ర ఐ.టి.ఐ. అధినేత్రి వాసిరెడ్డి నాగేంద్ర మణి మరణానంతరం తన నేత్రాలను – కార్నియా అంధులకు చూపు నిమిత్తం, పార్థివ శరీరం – వైద్య కళాశాల లో విద్యాబోధనావసరాల నిమిత్తం, దానం ఇచ్చే నిమిత్తం, తన అంగీకారాన్ని తెలిపారు. ఒకవేళ తన మరణం బ్రెయిన్ డెత్ మూలాన సంభవిస్తే, తన అంతరావయవాలను, అవసరమైన వారికి అమర్చి, వారికి పునర్జీవితాన్ని యొసగాలనీ కోరారు. ఆ మేరకు దానపత్రాన్ని, అమెరికాలో నివసిస్తున్న, తన ఏకైక కుమార్తె పాటిబండ్ల నాగ శ్రీలక్ష్మి (భర్త మిథున్) అనుమతితో, తన సమీప బంధువులు, శ్రేయోభిలాషులు, వాసిరెడ్డి ఉపేంద్ర, పాటిబండ్ల సత్యంబాబు, నీరుకొండ మురళీకృష్ణ సమక్షంలో, తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవరపు నాగేశ్వరరావుకు అందచేశారు. శరీరదాత నాగేంద్రమణి కి, సంస్థ బాధ్యుడు నాగేశ్వర రావు "డోనార్ కార్డు " అందచేసి, సమాజహితం దృష్ట్యా, దాతృత్వ మానవత్వాలతో గైకొన్న వారి నిర్ణయాన్ని కొనియాడారు. ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ఏనాటమీ బాధ్యులు డాక్టర్ చండీప్రియ నాగేంద్రమణి ని అభినందించారు.

# కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలకు ప్రత్యేక అభినందనలు...






**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలలో పరిజ్ఞానాన్ని అందించి పంట ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అదనపు కలెక్టర్ జి.వి శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు భారతదేశంలో కృషి విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లాలో స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం సోమవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కలుసుకొని స్వర్ణోత్సవ వేడుకలకు సంబంధించిన టార్చ్ ను అందించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, భారతదేశంలో డాక్టర్ మోహన్ సింగ్ మెహత కమిటీ సిఫారసు మేరకు మొట్ట మొదటగా కృషి విజ్ఞాన కేంద్రంను పాండిచ్చేరి 1974 మర్చి 21న స్థాపించారని, అప్పటి నుండి ఇప్పటి వరకు మన దేశంలో 731 కృషి విజ్ఞాన కేంద్రాలు ఉన్నాయని తెలిపారు

కృషి విజ్ఞాన కేంద్రాలు ముఖ్యంగా రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలలో పరిజ్ఞానాన్ని అందించి పంట ఉత్పత్తి సామర్థ్యని పెంపొందించడమే కాకుండా జిల్లాలోని రైతుల యొక్క సాంఘిక, ఆర్థిక
అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నాయని తెలిపారు
రైతులకు నూతన వంగడాలను పండించి అందించడమే కాకుండా క్షేత్ర పరిశీలనలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, పత్రిక మాధ్యమాల ద్వారా సలహాలు, సూచనలు అందించడం ద్వారా రైతులకు సేవ చేయడం జరుగుతుందని, నూతన వ్యవసాయ పద్ధతులను రైతులకు నేర్పుతారని తెలిపారు కృషి విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న ఈ స్వర్ణోత్సవాల సందర్భంగా శాస్త్రవేత్తల బృందాన్ని అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు
ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం ఖిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. శ్రీనివాస్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం డాక్టర్ వై వెంకన్న, బి భాస్కర రావు , డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ కిరణ్ పెల్లి, బి.నవ్య, డాక్టర్ అర్చన, తదితరులు పాల్గొన్నారు.

### తడిసి ముద్దయిన ప్రతి ఒక్క వడ్ల గింజలు కొనుగోలు చేయాలి::

# ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్.

**తరుగు లేకుండా ప్రతి క్వింటాకు 500 రూపాయలు బోనస్ గా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి.**

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు మే 20 : భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా కార్యాలయంలో ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ మాట్లాడుతూ అకాల వర్షాలతో తడిసి ముద్దయిన ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత వారం రోజుల నుండి ములుగు జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలతో పంట నష్టం అయినా ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాలలో వర్షం వచ్చినా కూడా వడ్లు తడపకుండా రెన్ పట్టాలు ప్రతి రైతుకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఫసల్ బీమా యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కోడ్ అనంతరం అమలు చేయాలని అన్నారు .తరుగు లేకుండా వడ్లను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు .తరుగు తాలి పేరుతో ప్రతి రైతు దగ్గర 5 నుండి 10 కిలోల వరకు మధ్యలో ఉన్న మధ్యవర్తులు మిల్లర్లు తీస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు రైతులకు ప్రతి క్వింటానకు 500 రూపాయలు బోనస్ గా వడ్లు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా రైతులను చిన్నచూపు చూడడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని అన్నారు. రైతు భరోసా పేరుతో రైతులకు 15 వేల రూపాయలు ఇస్తానని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు దాటినా కూడా నేటికీ రైతు భరోసా లేదని అన్నారు. రైతులకు రుణమాఫీ చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మలేకపోతున్నారని అన్నారు. కాంగ్రెస్ ను నమ్ము కుంటే ఉన్నది అమ్ముకోవాలని అన్నారు .రాబోయే పార్ల మెంటు ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక పార్లమెంటు స్థానాలను కైవాసం చేసుకోబో తున్నారని అన్నారు. రైతులకు నష్టపరిహాలు అన్ని కట్టించిన యెడల రాబోయే రోజులలో ధర్నా కార్యక్రమాల్లో నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వాన్ని మెడలు వంచి అయినా సరే రైతులకు మేలు చేసే విధంగా బిజెపి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.



## ప్రతిభ వంతులైన గౌడ విద్యారు లకు కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు మే 20 : ములుగు జిల్లాలో పదవ తరగతి , ఇంటర్ లలో మొదటి స్థానం సాధించిన గౌడ విద్యార్థులను కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లాకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ములుగు జిల్లా కేంద్రం లోని రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో కల్లు గీత కార్మిక సంఘం సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ పొన్నం సంతోష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్,జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్ లు ముఖ్య అతి ది లు గా హాజరై మాట్లాడుతూ గౌడ విద్యార్థులు చదువులో ముందుండాలని చదువుతోనే ఎన్నో ఉన్నత స్థాయిల లో ఎదగవచ్చని అన్నారు, చదువులకు పేదరికం అడ్డురాదని విద్య ఉద్యోగ రంగాలలో మన గౌడ విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని పేద గౌడ విద్యార్థులకు కల్లు గీత కార్మిక సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు..ఈ సందర్భంగా మెరిట్ సాధించిన 20 మంది గౌడ విద్యార్తి విద్యార్థులను అభిందిస్తూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లోకల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండె బోయిన రవి గౌడ్. జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు గుండెబోయిన శ్రీహరి గౌడ్.. రావుల రాజేశ్వర్ గౌడ్ పాలకూర్తి మధు గౌడ్.ఎలికట్టే రాములు గౌడ్ తో పాటు గౌడ విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




### ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను

## పగడ్బందీగా నిర్వ హించాలి :: జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ.

**మే 24 తేదీ నుండి 31 తేదీ వరకు పరీక్షలు.**

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మే 20: ఈ నెల 24 తేదీ నుండి 31 తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీ డియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను, పగడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అధికారులను ఆదేశించారు.

సోమవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఎగ్జామ్స్ పై సంబంధిత విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 24తేదీ నుండి 31 తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీ డియట్ సప్లమెంటరీ పరీక్షలకు పగడ్బందీగా ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లను చేయాలని , పరీక్ష కేంద్రాలకు ప్రతిరోజు తాగునీటిని అందించాలని, విద్యార్థులకు మెడికల్ కిట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు వంటి వైద్య సౌకర్యాలు కల్పించాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలు చేరుకునేలా బస్సులు అవసరమైన ఏర్పాట్లు చేయా లని టి ఎస్ ఆర్ టి సి, అధికారులను ఆదేశించారు.

పరీక్ష కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలనిములుగు జిల్లాలో 782 మంది విద్యార్థులు మొదటి సంవత్సరం, 255 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. జిల్లాలో 8 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూప రింటెండెంట్, ఒక డిపార్ట్మెంటల్ అధికారిని నియమించడం జరిగిందని, మాల్ ప్రాక్టీస్ ను అరికట్టేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం, ఇద్దరు సభ్యులతో కూడిన సిట్టింగ్ స్క్వాడ్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఆరోగ్య వైద్యాధికారి ఆలెం అప్పయ్య , సర్కిల్ ఇన్స్పెక్టర్ మేకల రంజిత్, డి పి ఆర్ ఓ ఎం.డి రఫీక్, పోస్టల్ అసిస్టెంట్ ఎండి షారుక్ సోహెల్ , టీఎస్ ఎన్పీడీసీఎల్ ఏఈ వెంకట్ రెడ్డి, ఎల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ గెలుస్తుంది...

**- అభ్యర్థి గోమసే శ్రీనివాస్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపెల్లి బిజెపి పార్లమెంట్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికలు పూర్తి అయిన సందర్భంగా పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమసా శ్రీనివాస్ పాల్గొన్నారు గోమస శ్రీనివాస్ మాట్లాడుతూ,,ముందుగా రెండు నెలల నుండి బిజెపి పార్టీ గెలుపు కోసం రాత్రి బవలు పనిచేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు,వారి కష్టం వృధా కాకుండా పెద్దపల్లి పార్లమెంట్ ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా గోమాస శ్రీనివాస్ గెలుస్తున్నారు అన్నారు బిజెపి కి రైతులు, మహిళలు, యువకులు, ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరు కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పది సంవత్సరాలలో సుపరిపాలన పై విశ్వాసంతో ఓటు వేశారు.ఎవరిని అడిగిన ప్రతి పది మందిలో ఏడు, ఎనిమిది మంది బిజెపి పార్టీకే ఓటు వేశం అంటున్నారు . ఫైనల్ గా గెలుపోటములు నిర్ణయించేది కేవలం ఓటర్లు మాత్రమే 100% ప్రతి బూతులో, ప్రతి ఊర్లో బిజెపి గెలవాలని బిజెపికి ప్రజలు స్వతగ ఓటు వేయడం జరిగినది.వారికి పేరుపేరునా ధన్యవాదాలు అంతకముందు పార్టీల 60 సంవత్సరాల పాలనలో లేని నీతివంతమైన ధర్మబద్ధమైన పాలన మోడీ10 సంవత్సరాల పాలనలో ప్రజలు చూడడం జరిగింది. మోడీ ప్రధానమంత్రి అయినంక మన దేశ జిడిపి పెరిగింది ప్రపంచస్థాయిలో అనేక రంగాలలో ముందుకు పోవడం జరిగింది .ప్రజలకు వారు సమర్ధవంతమైన పాలన బలమైన లీడర్షిప్ ను ఈ భారతదేశానికి వారు అందించారు వారు మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించి చట్టసభలలో పోయే విధంగా అవకాశం కల్పించారు. అలాగే దళిత వర్గానికి న్యాయం చేయడమే కాకుండా దళిత వర్గంలో ఉన్నటువంటి ఉపకులాలకు మేలు చేసేలా కమిషన్ను కూడా వేయడం జరిగినది. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిగా బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని బిజెపి పార్టీ కట్టుబడి ఉన్నది కాబట్టే ఈ పార్లమెంట్లో బీసీలు అత్యధికంగా బిజెపికి ఓట్లు వేయడం జరిగింది. అలాగే బడుగు బలహీన వర్గాలకు టిఆర్ఎస్ కాంగ్రెస్ ద్వారా జరిగని న్యాయం బిజెపి ద్వారా జరుగుతుంది. పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీకి అండగా ఉన్న పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు, మహిళలకు యువతకు రైతులకు, పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన ప్రతి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపారు.

బిజెపి ప్రభుత్వం బిజెపి రైతులకు అండగా ఉంటుంది. జాతీయస్థాయిలో రైతులను ఆదుకునేది అనేక సబ్సిడీలు ఇచ్చేది కూడా బిజెపి ప్రభుత్వం .ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మంచి చేస్తామని ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కి ఆరు నెలలు అవుతున్నా రైతులకు ప్రజలకు వారి ప్రభుత్వం చేసినది ఏమీ లేదు వారి మాటలే తప్ప రాష్ట్రానికి చేసింది శూన్యం అందుకే ఆరు నెలలలోనే కాంగ్రెస్ పార్టీని విస్మరించి భారతీయ జనతా పార్టీకి ప్రజలు రైతులు ఓట్లు వేయడం జరిగింది అన్నారు

ఈ సమావేశంలో బిజెపి పార్లమెంట్ కన్వీనోర్ వెంకటేష్ గౌడ్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ ,పార్లమెంట్ కో కాన్వినార్ లక్ష్మణ్ యాదవ్ తంగెడ రాజేశ్వరరావు పోల్సని సంపత్ రావు కావేటి రాజగోపాల్ మేకల శ్రీనివాస్ కౌన్సిలర్ రాజం మహంత కృష్ణ కారంగుల శ్రీనివాస్ పెంజర్ల రాకేష్ వేల్పుల రమేష్ ఉప్పు కిరన్ గుడ్ల సతీష్ ,పిట్ట వినయ్,పిట్ట భాస్కర్, కుమారస్వామి,హరీష్ మధుకర్ రాజేందర్ కర్నకర్ సతీష్ పలువురు పాల్గొన్నారు.



## బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం...

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

2024-25 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో 3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు పెద్దపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు జూన్ 6 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మొత్తము (5) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు మూడవ తరగతిలో లంబాడ బాలికలకు ఒకటి, బాలురకు ఒకటి, ఎరుకుల బాలురకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు ఐదవ తరగతిలో గోండు బాలురకు ఒకటి, 8వ తరగతి లో లంబాడ బాలికలకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందన్నారు తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధ్రువీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 6లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, వచ్చిన దరఖాస్తుల నుండి జూన్ 12న లాటరీ పద్ధతిలో ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9652118867 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం కోసం దరఖాస్తులు ఆహ్వానం...

**- జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ కొరకు ఆసక్తి గల బాల, బాలికలు తమ దరఖాస్తులను జూలై 31 లోగా సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారుమహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ తరపున ఇవ్వనున్న ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార జాతీయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2024-25 సంవత్సరానికి సంబంధించి అందించనున్న రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు జూలై 31 లోగా ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు

18 సంవత్సరాల లోపు బాల, బాలికలు ఆవిష్కరణ, సృజనాత్మక, సామాజిక సేవ పర్యావరణం, క్రీడలు, కళలు, సంస్కృతి సైన్స్ టెక్నాలజీ, ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి, అర్హత గలవారు జూలై 31 లోపు ఆన్ లైన్ %ష్ట్రజూ://ఖ్ఘుతీఎం.ప్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాల కొరకు 9032427241 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్క రించాలి :: ములుగు జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ.



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు మే 20 :ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (09), ఉద్యోగా లకు సంబంధించినవి (06), పెండింగ్ బిల్లులకు సంబంధించినవి (05), మొత్తం (20) దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ఆర్డీవో సత్యపాల్ రెడ్డితో కలిసి దరఖాస్తుల స్వీకరించారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించా లని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ చంద్ర, డి డబ్లూఓ స్వర్ణలత లేనినా, ఎల్ డి ఎం రాజ్ కుమార్, సంక్షేమ శాఖ అధికారి ప్రేమలత ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం బాగాలేక వ్యక్తి మృతి




మనోహరాబాద్ 20మే(ప్రజా గొంతుక)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం పాలట గ్రామంలో ఆరోగ్యం బాగాలేక జీవితంపై విరక్తి చెంది ఓ మృతి చెందాడు.గ్రామానికి చెందిన మంచే నాగరాజు(28) అనే వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు.అయితే కొన్ని రోజుల నుండి అతను అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా,ఈ నెల 6న అతని భార్య సిఎంఆర్ ఆసుపత్రికి తీసుకెళ్ళింది.అక్కడ డాక్టర్ అతన్ని పరిశీలించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు వెళ్ళమని తెలిపాడు.డబ్బులు లేకపోవడంతో చికిత్స చేయించుకోలేక పోయాడు.ఈ నెల 19న రాత్రి అందరూ తిని పడుకోగా,సుమారు రాత్రి 11 గంటల సమయంలో శబ్దం రావడంతో అతని భార్య లేచి చూడగా,అతను చీరతో ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించాడు.వెంటనే కుటుంబీకులకు తెలుపగా వారు వచ్చి అతన్ని కిందకు దించి చూడగా అతను చనిపోయి ఉన్నాడు.చికిత్స కోసం డబ్బులు లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది చనిపోయాడని అతని భార్య మంచే రజిత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పూర్వ విద్యర్ధుల ఆత్మీయ సమ్మేళనము....

**త్రివేణి విద్య సంస్థలలో 2002-2003 పదవతరగతి చదివిన విద్యర్థుల కలయిక....**

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి )మే 20/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెంలో త్రివేణి పాఠశాలలో చదువుకున్న 2002-2003 లో పదవతరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం పాల్వంచ పెద్దమ గుడి దగ్గర అమ్మ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా విద్యను బోధించిన పండితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం కు ఓల్డ్ స్టూడెంట్స్ సన్మాన కార్యక్రమం అనంతరం త్రివేణి స్కూల్ ప్రిన్సిపల్ మురళీకృష్ణ మాట్లాడుతూ 2002-2003 పదవ తరగతి చదివిన విద్యార్థులు ఉపాధ్యాయులతో ఎంతో సన్నిహితంగా ఉండేవారని మీ అందరితో నాకు మర్చిపోలేని జ్ఞాపకాలు ఉన్నాయని మీరందరూ ఈ రోజున వివిధ రంగాలలో ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నందుకు మా పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతో అభివృద్ధి చెందారని చెప్పుకోవడానికి నాకు గర్వంగా ఉంది అని వారి వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ 21 సంవత్సరాల తరువాత కలయికను అందరూ ఆనందంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ నా దగ్గర చదువుకున్న పిల్లలు ఈ రోజున ఇంత గొప్ప స్థాయిలో ఉన్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని ఉపాధ్యాయులకు ఇంతకన్నా మీరిచ్చే బహుమతి ఏముందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్ టీచర్ సత్యనారాయణ మాట్లాడుతూ 2003 లో పద వ తరగతి విద్యార్థులు ఎంతో క్రమశిక్షణగా ఉండేవారని అందరితోనూ నేను ఎంతో స్నేహశీలిగా ఉండేవాడినని నాకు మీ అందరికీ సన్నిహితంగా ఎంతో సంతోషంగా



ఉండేవారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుధీర్ మాట్లాడుతూ నా తోటి మిత్రులు చాలామంది గొప్ప గొప్ప స్థాయిలో ఉన్నారని అందరం 21 సంవత్సరాల తరువాత కలవడం నాకు చాలా సంతోషంగా ఉందని త్రివేణి పాఠశాలలో చదివినందుకు ఈ రోజున మనం ఇలాంటి స్థాయిలో ఉన్నామని మనకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు నా శిరస్సు వంచి పాదాభివందనం చేసిన వారిని రుణం తీరదని ఇంకా విద్యార్థులతో చిన్నప్పుడు గడిపిన జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ చిలిపి చేష్టలను గుర్తుకు చేస్తూ మనం ఎప్పుడూ ఇలాగే సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పృధ్వి, జగదీష్, కుమార్ రాజా, కార్తీక్, రామ్మోహన్, శ్రీనివాస్ రెడ్డి, సంధ్య, ఇందిరా ప్రియదర్శిని పూర్వ విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాడుగుల ఇరిగేషన్ ఏఈ అధికారి ఫిర్యాదు



కల్వకుర్తి నియోజకవర్గం
(ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు)

మాడుగుల మండల పరిధిలోని 19.05.2024 మధ్యాహ్న సమయంలో ఇర్విన్ గ్రామంలోని కనకాల చెరువులో నుండి మట్టిని అక్రమంగా తరలించినట్టు ఫిర్యాదు చేయడంతో అట్టి వ్యక్తిని అతని జెసిబిని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి జెసిబిని సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది అని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు ..

# సంచలన తీర్పు కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న మానేరు పరిరక్షణ సమితి




## -మానేరు విధ్వంసం పై నేడు ఎన్జీటీ తీర్పు

ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా :

గత ప్రభుత్వం ఇసుక మాఫియా తో చేతులు కలిపి మానేరులో విధ్వంసానికి పాల్పడిన వైనంపై ఎన్జీటీలో దాఖలైన వివిధ పిటిషన్లపై నేడు తీర్పు వెలువడనుంది. మానేరులో చెక్ డ్యాం లు నిర్మించకుండానే "డీసిల్టేషన్" పేరుతో మానేరు నదిలో కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల పరిధిలో అనేక చోట్ల అక్రమంగా ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ లు మానేరు తీర ప్రాంత రైతాంగం పాలిట శాపాలుగా మారాయి. వారి జీవనోపాదులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అక్రమంగా ఇసుక త్రవ్వకాలకు పాల్పడుతూ గత ప్రభుత్వంలోని నాయకులు, కాంట్రాక్టర్లు వందల కోట్ల రూపాయలు ఆర్జించారు. ఇసుక క్వారీల కారణంగా రోడ్లు ధ్వంసం అయినాయి. ప్రజల ఆరోగ్యం దెబ్బతిన్నది.లారీల కింద నలిగి కొందరు అమాయకులు సైతం మరణించారు. ఇలాంటి పరిస్థితుల్లో కొందరు ఆలోచనపరులు, పర్యావరణ వేత్తలు, రైతులతో కలిసి మానేరు పరిరక్షణ సమితి పేరిట పోరాటం ప్రారంభిస్తూ ఎన్జిటిలో కేసులు దాఖలు చేశారు. ఫలితంగా పర్యావరణ అనుమతులు లేనిదే డీసిల్టేషన్ పేరిట మానేరులో ఇసుక త్రవ్వకాలు, రవాణా చేయరాదని ఎన్జీటీ స్పష్టంగా తన మధ్యంతర ఉత్తర్వులలో ఆదేశించింది. అయితే గత ప్రభుత్వం ఎన్జిటి మధ్యంతర ఉత్తర్వులను ఖాతరు చేయకుండా యదేచ్ఛగా మానేరులో అక్రమాలను కొనసాగించింది. ఇసుక మాఫియా కు అండగా నిలిచి వేలకోట్ల అక్రమానికి పాల్పడింది. ఈ క్రమంలో కొందరు ఉద్యమకారుల ముసుగులో ఇసుక మాఫియా తో కుమ్మక్కై విడివిడిగా పిటిషన్లు దాఖలు చేసి అక్రమ లబ్ధి పొందాలని ప్రయత్నించి నప్పటికీ, కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన సామాన్య రైతు సంది సురేందర్ రెడ్డి ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఎన్జీటీలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసి ఇసుక మాఫియా అక్రమాలపై సాక్ష్యాధారాలు సమర్పించారు. వారి సుదీర్ఘ న్యాయపోరాటం అనంతరం నేడు ఎన్జీటీ అంతిమ తీర్పును వెలువరించనుంది. నేడు ఎన్జీటీ ఇవ్వబోయే తీర్పుపై రాష్ట్రవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఈ తరహాలో పాల్పడిన అక్రమాలపై ఎన్జీటీ, సుప్రీంకోర్టులు చెంపపెట్టు లాంటి తీర్పులను ఇచ్చాయి. అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో సైతం ఇసుక మాఫియా తో చేతులు కలిపిన గత ప్రభుత్వ అక్రమాలపై సంచలన తీర్పు నేడు వెలువడ నుందని పలువురు భావిస్తున్నారు. అతిపెద్ద ఇసుక మాఫియా కు



| | | |
|---|---|---|
| | | M/s. Dt.Level<br>Telangana R4<br>M/s. T.Sai Kris<br>M/s. RSR Infras<br>M/s. BSCPL Inf<br>M/s. Y.Srineev<br>to R14 [Vakala<br>M/s. Sai Ram G |
| Original Application No. 102/2023(SZ) & I.A No. 93/2023(SZ) | Sandi Surendar Reddy, Telangana and Anr.<br>Vs.<br>UOI, Rep by its Secretary, MOEF & CC, New Delhi and Ors | M/s. TaaRS Ass<br>Kannan, S.Sai S<br>Devi.S<br>Counsel for Ap<br>M/s. P.Kavitha<br>M/s. Yasmeen<br>M/s. Telangana<br>Corporation R5<br>(Notice served<br>M/s. Sai Krishn<br>M/s. KSR Infra<br>Telangana R9<br>M/s. Challa Inf<br>Telangana R13<br>(Notice served<br>M/s. Sri Hanum<br>Telangana R14<br>(Notice served<br>M/s. Vensa Inf<br>R15<br>(Notice served<br>M/s. RSR Infra<br>(Notice served<br>M/s. KSR Const<br>Telangana R17<br>M/s. Sun Infra<br>M/s. SKR Const<br>(Notice served<br>M/s. BSCPL Inf<br>(Notice served |



వ్యతిరేకంగా సంధి సురేందర్ రెడ్డి లాంటి ఒక సామాన్య రైతుల పోరాటం ఏ మేరకు విజయం సాధిస్తుందని ప్రజలు ఆసక్తిగా నేడు ఎన్జీటీ తీర్పు కోసం ఎదురు చూస్తున్నారు.

# తడిసిన ధాన్యానికీ మద్దతు ధర



**-ప్రతిగింజా కొంటాం**
**- వచ్చే సీజన్ నుంచి సన్న వడ్లకే రూ. 500 బోనస్**
**-అకాల వర్షాలతో పంట నష్టంపై నివేదికకు ఆదేశం**
**- రూ.600 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ**
**-అమ్మ ఆదర్శ పాఠశాలలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు**
**- నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం**
**- జూన్ 2న ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు**
**- ముఖ్య అతిథిగా సోనియా గాంధీ**
**- ఇవీ మంత్రివర్గ నిర్ణయాలు**

**హైదరాబాద్:**
అకాల వర్షాలతో తడిసిన ధాన్యానికి కూడా మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామనీ, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. వచ్చే సీజన్ నుంచి సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లించాలని నిర్ణయించారు. వర్షాలతో జరిగిన పంట నష్టంపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. వారిచ్చే రిపోర్ట్ ఆధారంగా రైతులకు పరిహారం అందించాలని నిర్ణయించారు. సోమవారంనాడిక్కడి బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం షరతులతో కూడిన అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. సమావేశం పూర్తయిన అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. క్యాబినెట్ సమావేశంపై ఈసీ విధించిన షరతుల మేరకే నిర్దేశించిన అంశాలను మంత్రివర్గంలో చర్చించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలనీ, భారీ బహిరంగసభ నిర్వహించి, ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీని ఆహ్వానించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇప్పటి వరకు 36 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కనీస మద్దతు ధరతో సేకరించామన్నారు. రాబోయే వ్యవసాయ సీజన్‌కు సరిపడా విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచామని చెప్పారు. నకిలీ విత్తనాలను విక్రయించినా, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విడిగా విత్తనాలు కొనుగోలు చేయకుండా కంపెనీల వద్దే కొనాలని రైతులకు సూచించారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రశీదులను పంట పూర్తయ్యేవరకు తమ వద్దే ఉంచుకునేలా వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తామని మంత్రులు వివరించారు. "గత సర్కార్ హయాంలో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారు. నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించనున్నాం. రాబోయే కాలంలో గొప్ప మానవ వనరులను తయారు చేసేందుకు ప్రణాళికతో ముందుకు పోతున్నాం, అమ్మ పాఠశాలల కోసం మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశార. ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ కోసం రూ.600 కోట్లు ప్రకటించాం. ఇప్పటికే అందుకు సంబంధించి రూ. 120 కోట్లు విడుదల చేశాం. రాష్ట్రంలో 5600 పాఠశాలలు మూత పడ్డాయి. వాటిని విడతల వారీగా పున: ప్రారంభిస్తాం. జూన్ 12న పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తాం" అని మంత్రులు వెల్లడించారు. ప్రయివేట్ బడులకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దటమే తమ సర్కార్ లక్ష్యమని పేర్కొన్నారు.

**కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ సిఫారసుల మేరకే..**
నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) సిఫారసుల మేరకు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై తగు చర్యలు తీసుకోవాలని మంత్రి వర్గ సమావేశం నిర్ణయించింది. "2019 నుంచే ఈ ప్రాజెక్ట్‌లో వైఫల్యాలు మొదలయ్యాయని ఎన్‌డీఎస్ఏ మధ్యంతర నివేదిక ఇచ్చింది. నీటిని పూర్తి స్థాయిలో కిందికి వదలాలనీ, లేకుంటే ఇతర పిల్లర్లు చెడిపోతాయని చెప్పింది. ప్రత్యామ్నాయ ప్రయత్నాలు చేసినా, మరమ్మతులు చేసినా బ్యారేజీ నిలబడుతుందని చెప్పలేమని రిపోర్ట్‌లో పేర్కొంది" అని మంత్రులు వెల్లడించారు. ఎన్‌డీఎస్ఏ సూచన మేరకు జియో ఫిజికల్, టెక్నికల్ పరీక్షలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మరోసారి ప్రజాధనం వృధాకాకుండా ముందుకు పోతున్నామని చెప్పారు. ప్రాజెక్ట్ పనులకు సంబంధించి దొంగ సర్టిఫికెట్లు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ఆగస్టు 15లోగా రుణమాఫీ**
ఈ ఏడాది ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి తీరుతామని క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. " ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ రాష్ట్రమంతా జరుగుతున్నది. ఉత్తర తెలంగాణలోని కొన్ని చోట్ల వర్షాల వల్ల ధాన్యం కొనుగోలులో కొంత ఆలస్యం జరిగింది. మిగిలిన మొత్తాన్ని వారం రోజుల్లో పూర్తిగా కొంటాం, ధాన్యం కొనుగోలుపై బీఆర్ఎస్ డ్రామాలు చేస్తున్నది. పదేండ్లు రైతులను పట్టించుకోకుండా ఇప్పుడు రైతులపై లేని ప్రేమ ఒలకబోస్తుంది. డీఎస్సీ నోటిఫికేషన్‌పై మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. క్యాబినెట్ భేటీకి సంబంధించిన చాలా అంశాలను జూన్ 5 న తెలియజేస్తాం" అని ఆయన వెల్లడించారు.